

# పాలకుల కళ్లు తెరిపించేందుకు ప్రజా గర్జన సభ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

16లో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 28, మే 2023 16 పేజీలు


# భద్రాద్రిలో దొంగల హల్ చల్



## చోద్యం చూస్తున్న పోలీస్

## నిఘా నేత్రాలను విస్మరించిన యంత్రాంగం

## న్యాయం కోసం బాధితుల వేడుకోలు



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పుణ్యక్షేత్రంలో అనునిత్యం వేలాది మంది భక్తులు దేశ వివిధ ప్రాంతాల నుండి శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం కోసం విచ్చేస్తుంటారు. అంతటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఇటీవల కాలంలో జేబు దొంగలు మొదలుకుని, ఇండ్లను లూటీ చేసే వారు, సెల్ ఫోన్‌లు, వాహనాలు దొంగతనాలు చేసే వారు పెరగడంతో తరుచూ దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. అంతటితో ఆగని దొంగలు శనివారం ఉదయం గోదావరి నది తీరంలో మహిళ భక్తుల మెడలోని వస్తువులను అపహరించడానికి

2వ పేజీలో...



2లో..

## కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీఆర్ఎస్‌కు

# తోక పార్టీలు

- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయలేదు
- భద్రాచలం వరద బాధితులకు వెయ్యి కోట్ల హామీ ఏమైంది ?
- సాయి గణేష్ త్యాగం వృథా పోదు
- ఖమ్మంలో ఎగిరేది కాషాయ జెండానే
- రాష్ట్రంలో రాబోయేది రామ రాజ్యం
- విద్యార్థుల ఆత్మహత్యలకు కేసీఆర్ బాధ్యత వహించాలి
- ఖమ్మం నిరుద్యోగ మార్చ్ సభలో బండి సంజయ్

**ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్, కమ్యునిస్టు పార్టీలు బీఆర్ఎస్‌కు తోక పార్టీలుగా మారాయని, ఖమ్మంలో సీపీఎం మర్డర్ కేసులో ఇరుక్కున్నదని, సీపీఐ పార్టీ కేసీఆర్ వద్ద మోకరిల్లిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ విమర్శించారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీకి నిరసనగా నిరుద్యోగ మార్చ్

# ప్రతీ పోడు రైతుకు.. పట్టాలివ్వాలి



2లో..

## రైతుల ఉసురు కేసీఆర్‌కు తగులుతుంది

## కొత్తగూడెంలో పొంగులేటి పోడు రైతు భరోసా ర్యాలీ

**లక్ష్మీదేవిపల్లి, మే 27 - ప్రభాతవార్త:** ప్రతీపోడు రైతుకు పట్టా మంజూరు చేయాలని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు క్రాస్‌రోడ్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన పోడు రైతు భరోసా ర్యాలీ విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి వందలాది పోడు రైతులు, నాయకులు,



# ఈ పాపం.. ఎవరిది?





## అమ్మో బ్రిడ్జి రహదారి... యమపురికి రహదారి

-ఇవి ప్రమాద మరణాలా.. అధికారుల సృష్టించిన మరణాలా ..?

-ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల అవగాహన లోపమా ..?

-శనివారం తెల్లవారుజామున నిండు ప్రాణం బలికొన్న స్పీడ్ బ్రేకర్‌లు

-17 రోజుల వ్యవధిలో రెండు నిండు ప్రాణాలు బలి..!

-అనేకమంది వాహనదారులు గాయాలపాలు

-నిద్రావస్థలో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు

-ప్రాణాలు పోతున్నా..

నివారణ చర్యలు చేపట్టని అధికారులు

2 లో..

# ఆరోగ్య నిధులకు అనారోగ్యం ?

## ఐఎఎస్ అధికారులున్నా నాణ్యతా ప్రమాణాలెక్కడ

8లో..




## భద్రాద్రిలో దొంగల హల్‌చల్

**(మొదటి పేజీ తరువాయి..)**

చండ్రుగొండ మండలానికి చెందిన అనేక మంది భక్తులు తిరుపతి వంటి తీర్థయాత్రలు ముగించుకుని చివరగా శనివారం ఉదయం భద్రాచలం శ్రీస్వామి వారిని దర్శనంలో భాగంగా పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించేందుకు వచ్చిన భక్తులలో చంద్రావతి అనే మహిళ మెడ నుండి బంగారపు గొలుసును అపహరించేందుకు యత్నించిన యువకుడిని గమనించిన చంద్రావతి అప్రమత్తమై సమీపంలో ఉన్న తన బంధువులు వినపడే విధంగా కేకలు వేయడంతో అక్కడ నుండి దొంగ పరారయ్యాడు. ద్విచక్రవాహనంపై వచ్చిన దొంగ వీరిని వెంబడించడం గుర్తుపట్టిన భక్తులు ద్విచక్రవాహనంను అడ్డుకుని 100ను సంప్రదించి పోలీసులకు సమాచారం అందించారు. బాధిత భక్తుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు టీఎస్28సి 6206 అను నెంబర్ గల ఒక హీరో గ్లామర్ కంపెనీకు చెందిన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని భక్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఈ తరహాలోనే గోదావరి నది తీరంలో అనేక దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చే గోదావరి స్నానం ఆచరించే భక్తులను టార్గెట్‌గా చేసుకుని భక్తుల ఆదమరిచి ఉండే సమయన్నా చూసి బ్యాగులను, విలువైన వస్తువులను అపహరించుకోవడం పరిపాటిగా మారింది. కొంతమంది భక్తులు పోలీసు స్టేషన్‌లకు సమాచారం ఇచ్చి నేటికి న్యాయం కోసం ఎదురుచూస్తున్నవారు అనేక మంది ఉన్నారు. అంతేకాకుండా భద్రాచలం కరకట్ట ప్రాంతం అయిన పార్క్ వద్ద నుండి, కరకట్ట చివరి ప్రాంతం వరకు రాత్రి పూట యువకులు మద్యం మత్తులో హల్ చల్ చేస్తూ బర్త్‌డే పార్టీలు నిర్వహిస్తున్న అదుపు చేయకంలో స్థానిక పోలీసులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం చుట్టుపక్కల, స్నానాల రేవు వద్ద వందలాది మంది భక్తులు సంచరిస్తుండగానే మందుబాబులు మద్యం పార్టీలు నిర్వహిస్తున్నారు. ఉదయం గోదావరి స్నానానికి వచ్చే భక్తులకు నదీ తీరంలో మందు పార్టీలు చేసుకున్న ఖాళీ మందు బాటిళ్ళు, పగలకొట్టిన బీరు సీసాలు, మాంసహారపు తినుబండారాలు దర్శనమిస్తుంటే భక్తులు రామ రామ .. ఇదేమి జోద్యం అంటూ శాంతి భద్రతలు కాపాడ్యాలిన అధికారుల పనితీరును తప్పుబడుతున్నారు. అదేవిధంగా భద్రాచలం పట్టణంలో ఇటీవల సెల్‌ఫోన్‌ల దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి. తాళం వేసిన ఇండ్లను పగటి పూట రెక్కి నిర్వహించి, రాత్రుంళ్ళు యద్దేశ్చగా దోచుకుంటున్నారు.

### చోద్యం చూస్తున్న పోలీసు వ్యవస్థ

భద్రాచలం డివిజన్ కేంద్రంగా ఒక సమర్థవంతమైన అధికారిగా పేరుగాంచిన పరితోష్ పంకజ్ ఐపీఎస్ (అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు) ఆధీనంలో పనిచేస్తున్న భద్రాచలం పోలీసు స్టేషన్ పరిధిలో రోజురోజుకు దొంగతనాలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ పోలీసు స్టేషన్‌లోని సిబ్బంది ఉదాశీనంగా ప్రవర్తించడం వల్లనే దొంగలకు భయం లేకుండా పోయిందని, నేరస్తులు రెచ్చిపోతున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. పట్టణంలో ఇటీవల జరుగుతున్న దొంగతనాలు, ఇసుక, మట్టి అక్రమ రవాణాలు వంటిని అరికట్టడంలో వ్యవస్థలు విఫలం అవుతున్నాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. స్థానిక ఏఎస్పీకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవకతవకలు తెలియకుండా స్థానిక పోలీసుస్టేషన్ సిబ్బంది జాగ్రత్తలు వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పోలీసు సిబ్బంది ఇప్పటికైనా వివిధ దొంగతనాలను పాల్పడుతున్న విద్రోహులను ఉక్కుపాదంతో అణచివేసి ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించే విధంగా చూడాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

### -నిఘా నేత్రాలను విస్మరించిన యంత్రాంగం

గత 8 సంవత్సరాల నుండి భద్రాచలం పోలీసు స్టేషన్‌లో పనిచేసిన అధికారులు భద్రాచలంలో నేరాలను అరికట్టడానికి ప్రజలకు శాంతి భద్రతల పట్ల భరోసా కల్పించడానికి వ్యాపార సంఘాల సహకారంతో పట్టణంలోని ప్రధాన కూడలిల్లో నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. అట్టి నిఘా నేత్రాల పనితీరు మెరుగుపరుచుకోవడంపై శ్రద్ధ వహించడం లేదని, ఏదైనా నేరం జరిగినప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో తప్పా ఆ నిఘానేత్రాల వైపు స్థానిక పోలీసులు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వైద్యం నిమిత్తం వస్తుంటారు. అట్టి రోగులు, రోగుల బంధువులను టార్గెట్‌గా చేసుకుని కొంతమంది దొంగలు చెలరేగి పోతున్నారు. ఇట్టి వారిపై ఏరియా ఆసుప్రతికి సెక్యూరిటీ విభాగం, స్థానిక పోలీసులు ఉదాశీనతగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నెల 24వ తేదీ అనగా బుధవారం చర్ల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన శ్యామల, బాలకృష్ణ అనే వ్యక్తి తమ బంధువు అయిన సున్నం ధర్మయ్యకు పక్షవాతం రావడంతో ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. అట్టి రోగి బంధువు అయిన బాలకృష్ణ అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో అతని వద్ద నుండి సెల్‌ఫోన్‌ను దొంగలించబడింది. అతనితో పాటు మరో ఇద్దరు సెల్‌ఫోన్‌లు కూడా 10 నిమిషాల వ్యవధిలో దొంగిలించినట్లు గమనించిన బాధితులు సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సుమారు అర్ధరాత్రి 2 గంటల సమయంలో పట్టుకుని 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు అప్పజెప్పారు. అట్టి వ్యక్తి నుండి వివరాలు నమోదు చేసుకుని ఆధీనంలోకి తీసుకోకుండా విడిచిపెట్టినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. గురువారం ఉదయం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యపు వైఖరిని గుర్తించిన బాధితులు స్వయాన వారే రంగంలోకి దిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సీసీ పుటేజీను సేకరించి స్వయంగా వారు పట్టుకుని పోలీసులకు అప్పజెప్పిన వ్యక్తే ఫిర్యాదు దారుడు అయిన బాలకృష్ణ జేబు నుండి సెల్‌ఫోన్ దొంగలించడం గమనించి పోలీసులకు సాక్ష్యాదారాలతో సహ ఫిర్యాదు చేసినా శనివారం వరకు ఎటువంటి న్యాయం జరలేదని ఫిర్యాదు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో నెలకొన్న అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలు వంటి వాటిపై స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను చరవాణి ద్వారా ప్రభాతవార్త ఎన్ని పర్యాయాలు సంప్రదించిన అందుబాటులో లేకపోవడం గమనార్హం.

## ఈ పాపం ఎవరిది ...?

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణానికి శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం దేశనలుమూలల నుండి వేలాదిమంది భక్తులు, బూర్గంపహాడ్ మండలం నుండి గోదావరి బ్రిడ్జి మీదుగా అవతలవైపు నుండి ప్రతి రోజు వేలాదిమంది బ్రిడ్జి మీదుగా ప్రయాణిస్తుంటారు. అదేవిధంగా భద్రాచలం వైపు నుండి సరిహద్దు ప్రాంతాలైన నాలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు, భారీ వాహనాలు నిత్యం బ్రిడ్జి మీదుగా ప్రయాణిస్తూ ఉంటాయి. ఇంతటి రద్దీ కలిగిన బ్రిడ్జి రహదారి గుంటలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రహించిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) వారు ఇటీవల కాలంలో బ్రిడ్జి అవతలి ప్రాంతమైన సారపాక మొదలుకొని భద్రాచలం ఫారెస్టు చెక్ పోస్టు వరకు డాంబర్‌రోడ్డును వేసారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు భద్రాచలం వైపు బ్రిడ్జి చివరి భాగం నుండి అప్రోచ్ రోడ్డు ఫారెస్టు చెక్‌పోస్టు వరకు మలుపుతో కూడుకుని ఉంటుంది అట్టి మలుపులో వాహనాల వేగాన్ని నియంత్రించడం కొరకు నూతనంగా రెండు స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటు చేశారు. ఇట్టి స్పీడ్ బ్రేకర్‌లు వాహనదారులు బ్రిడ్జి దిగి సమీపంకు వచ్చే వరకు కనిపించకపోవడం, స్పీడ్ బ్రేకర్‌లు ఎత్తుగా ఉండడం వలన అదుపు తప్పి కింద పడిపోవడం జరుగుతుంది. స్పీడ్ బ్రేకర్‌లను తెలియజేస్తూ ఎటువంటి హెచ్చరిక బోర్డులు కానీ, స్పీడ్ బ్రేకర్‌లు కనిపించే విధంగా వాటిపై రేడియం స్టిక్కరింగ్‌లు కానీ ఏర్పాటు చేయకపోవడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక రాత్రి సమయంలో అయితే వాహనదారుల సమస్య వర్ణనాతీతం. ఇటీవల కాలంలో మే 8వ తారీఖున కూలీ పని కోసం బూర్గంపహాడ్ మండలం ఇరవెండి నుండి వస్తున్న భార్య, భర్తల్లో భార్య స్పీడ్ బ్రేకర్‌ల వలన వాహనం నుండి జారి కింద పడడం, వెనుకనే వేగంగా వస్తున్న డీసీయం వ్యాన్ ఆమెపై నుండి వెళ్ళడంతో అక్కడిక్కడే ఆ మహిళ మృతిచెందిన సంఘటన చోటుచేసుకున్న ఇటు ఎన్‌హెచ్‌ఏఐ అధికారుల్లో కానీ, అటు ట్రాఫిక్ పోలీసుల్లో కానీ ఎటువంటి చలనం చోటుచేసుకోలేదు. తాజాగా శుక్రవారం అర్ధరాత్రి సుమారు 3 గంటల ప్రాంతంలో దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామానికి చెందిన తాళ్ళ వినోద్ (30) సారపాకలోని తన స్నేహితుడిని కలిసి తిరిగి వస్తూ బ్రిడ్జి సమీపంలో ఉన్న స్పీడ్ బ్రేకర్‌ల వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోవడంతో ప్రమాద



స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది. అంతేకాకుండా అనేకమంది ద్విచక్రవాహనదారులు ప్రతి రోజు ఈ స్పీడ్ బ్రేకర్‌ల వద్ద అదుపు తప్పి పడిపోవడం వలన అనేక గాయాల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు కానీ, ట్రాఫిక్ పోలీసులు కానీ ప్రమాద నివారణ చర్యలు చేపట్టకపోవడం వారి పనితీరుకు నిదర్శనమని వాహనదారులు మండిపడుతున్నారు.

### -అమ్మో బ్రిడ్జి రహదారి ... యమపురికి రహదారి

ద్విచక్రవాహనం మొదలుకొని భారీ వాహనాలు సైతం అనునిత్యం ప్రయాణించే బ్రిడ్జి రహదారి గత నెల రోజులుగా మృత్యురహదారిగా, యమపురికి దారిగా మారిందనడం అతిశయోక్తి కాదు. బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులు సందర్భంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్‌లు వాహనదారులు పాలిట మృత్యువుగా మారాయి. ఈ రహదారిలో మలుపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్‌లు, వాహనదారులు దగ్గరకు సమీపించే వరకు కనిపించకపోవడం, వాటిపై ఎటువంటి హెచ్చరికలు లేకపోవడంతో నిత్యం ప్రమాణాలకు గురవుతున్నారు. గతంలో జిగ్‌జాగ్ స్పీడ్‌బ్రేకర్‌ల వలన వాహనాల వేగాన్ని నియంత్రించేవి. అట్టి సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగలేదు. కానీ ఇటీవల ఏర్పాటు చేసిన ఎత్తుతో కూడుకున్న స్పీడ్ బ్రేకర్‌ల వలన నిత్యం ప్రమాణాలు జరగడం వలన ఈ రహదారి వాహనదారులు ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టి వాహనదారుల ప్రాణాలు కాపాడుతూ ప్రమాదాల నుండి రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇట్టి ప్రమాదాలకు కారణమైన జాతీయ రహదారిపై నివారణ చర్యల కోసం తీసుకుంటున్న చర్యలపై భద్రాద్రికొత్తగూడెం జిల్లా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామలను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరేందుకు సంప్రదించినా స్పందించలేదు.

## ప్రతీ పోడు రైతుకు పట్టాలివ్వాలి

కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. గిరిజనులు, ఆదివాసీలు, గిరిజనేతరులు తరతరాల నుంచి సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయడంలో మీన మేషాలు లెక్కించడం తగదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాల కాలం గడిచిందని, సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో గిరిజనులకు గిరిజనేతరులకు పోడు పట్టాలు జారీ చేస్తామని మాయమాటలు చెప్పి ఇంత వరకు ఏ ఒక్క పోడు రైతుకు పట్టాలు జారీ చేయలేదని, ఎన్నికల సమయంలో గిరిజనులు, పోడు రైతులు గుర్తుకొస్తారని ఎన్నికల అనంతరం ఏ ఒక్కరినీ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కుర్చీ వేసుకుని కూర్చొని పట్టాలిస్తామని చెప్పిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌కు పోడు రైతుల ఉసురు తగులుతుందని అన్నారు. సుమారుగా 4.14 లక్షల కుటుంబాలు 13 లక్షల ఎకరాలు పోడు పట్టాల కోసం ధరఖాస్తు చేసుకోగా డిసెంబర్ నెలలో 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వనున్నామని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ ఇప్పుడు కేవలం నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పోడు పట్టాలు ఇవ్వడం సాధ్యపడుతుందని చెప్పడం హస్యాస్పదంగా ఉందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, డాక్టర్ తెల్లం వెంకట్రావ్, జారె ఆది నారాయణ, ఊకంటి గోపాలరావు, సుధాకర్‌లు పాల్గొన్నారు. అయితే పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోడు రైతుల సమస్యలపై భరోసా ర్యాలీ చేస్తుంటే జిల్లా కేంద్రమైన కొత్త గూడెం నియోజకవర్గం నుంచి ఆశించిన స్థాయిలో అభిమానులు, ఆయన వర్గీ యులు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంటే సరైన నాయకత్వం లేకపోవడం, అదే విధంగా వర్గపోరు ఎక్కువగా ఉండటంతో అందరూ ఇతర మండ లాలు, నియోజకవర్గాల అభిమానులు ఉండటం, జిల్లాకేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో అభిమానులు రాకపోవడంతో కొంత నిరాశకు గురి చేస్తోందని ప్రజలు చెప్పుకుంటున్నారు.

## కాంగ్రెస్, కమ్యునిస్టులు బీఆర్ఎస్‌కు తోక పార్టీలు

ర్యాలీని ఖమ్మంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీల మనుగడ లేదని, రాబోయేది కాషాయం, రామరాజ్యమని అన్నారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీల వ్యవహారం కేసీఆర్, కేటీఆర్ కనుసన్నలలో జరుగుతుందని, ఉద్యోగాలు రాక అనేక మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే 27 మంది విద్యార్థులు బలిదానాలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగు నీటిని సస్యశ్యామలం చేస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణ మహోత్సవానికి సీఎం కేసీఆర్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించాల్సి ఉండగా, కనీసం అటు వైపుగా కూడా చూడటం లేదని విమర్శించారు. వరదల సమయంలో భద్రాచలానికి రూ. 1000 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఆ ఊసే లేదని దుయ్య బట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉనికి లేదని, టీఆర్ఎస్ డిపాజిట్లు కూడా రావన్నారు. ఖమ్మంలో సాయి గణేష్ త్యాగం ఊరికే పోదని, బీజేపీ కార్యకర్తలు తిరగబడితే టీఆర్ఎస్‌కు గ్రామంలో పుట్ట గతులు ఉండవన్నారు. రానున్న ఐదు నెలలో కాషాయ జెండా రామ రాజ్యమని, ఖమ్మంలో రామ రాజ్యం రాబోతుందని అన్నారు. బీజేపీ పాలనలో ఉద్యోగాలకు జనవరి నుంచే క్యాలెండర్ అమలు చేస్తామని, ఏ ఒక్క విద్యార్థి కూడా ఆత్మ హత్య బలిదానాలు చేసుకోవద్దన్నారు. రాబోయే ఎన్నికలలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాష్ట్రంలో పాల్తు రాజకీయాలు నడుస్తు న్నాయని, సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు గౌరవం లేకుండా పోయిం దన్నారు. తనపై కేసీఆర్ 33 కేసులు బనాయించి రెండు సార్లు జైలు పాలు చేశాడ న్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఎన్ని సార్లు అయినా జైలుకు పోయి వస్తానికి సిద్ధమ న్నా రు. 10వ తరగతి హిందీ పేపర్ లీకేజీ చేశానని నన్ను జైలు పాలు చేశాడని, 21 మార్కులు కలిగిన హిందీ పేపర్‌ను లీక్ చేయడం వల్ల తనకు వచ్చే ప్రయోజనం ఏము ందని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్, అగ్గిపెట్టె దొరకని మంత్రి హరీ ష్‌రా వులు రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలకు ప్రజలు తగిన రీతిలో సమాధానం చెప్ప తు న్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నా య న్నారు. నిరుద్యోగ నిరసన మార్చ్ సక్సెస్ కావడంతో బీజేపీ శ్రేణులలో ఉత్సాహం పెరిగింది.

## టెండర్ల ఆహ్వానం

**భద్రాచలం ప్రభాతవార్త:**

2023-24 విద్యాసంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల స్కూల్స్, హాస్టల్స్‌కు అవసరమైన కోడిగుడ్లు, కూరగా యలు, అరటి పండ్లు, చికెన్, పాలు(టెట్రా) సరఫరా చేయుటకు ఆసక్తి గల అమ్మకం దారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. డిడి(టీడబ్ల్యూ) భద్రాచలం వారి పేరున డిడి ద్వారా ఎస్ బిఐ బ్యాంకులో రూ. 2వేలు టెండర్ ఫారం ధర, కూరగాయలు రూ. 40వేలు, పండ్లు రూ. 25 వేలు, గుడ్లు రూ. 45వేలు, స్కిన్‌లెస్ చికెన్ రూ. 40వేలు, పాలు(టెట్రా) రూ. 40 వేలు, డిపాజిట్ చెల్లించి ఈనెల 29 నుండి వచ్చేనెల మూడో తేదీ వరకు టెండర్ ఫారంలు డిడి(టిడబ్ల్యూ) భద్రాచలం కార్యాలయంలో పొందవచ్చునని, ఎస్సీ, ఎస్టీ సరఫరా దారులకు ధరావత్ డిపాజిట్లు 40 శాతం రాయితీ కలదని, వచ్చే నెల మూడో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు టెండర్ ఫారాలు సమర్పించాలన్నారు. పాన్ కార్డు, టిన్ కార్డు, నెంబర్లు సొంత దుకాణం, బ్యాంకు ఖాతా కలిగి భద్రాద్రి జిల్లాకు చెందినవారై ఉండాలని, వచ్చే నెల ఎనిమిదో తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్స్ తెరిచి ప్రాజెక్ట్ అధికారి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఎక్స్‌ప్రెస్ రైలుబోగిలో పొగలు



గార్ల, మే27 ప్రభాతవార్త:

దిగువలైన్‌పై త్రివేండ్రం వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుబోగి నుండి అకస్మాత్తుగా పొగలు వ్యాపించడంతో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో అరగంటపాటు నిలిచిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హజరత్ నిజాముద్దీన్ నుండి త్రివేండ్రం వెళ్తున్న బండినెంబర్ 12644లోని బి-2కోచ్‌లో బ్యాటరీలో సాంకేతిక లోపంతో రాంపురం పాఖాలబ్రిడ్జి సమీపంలో రాగానే ఒక్కసారిగా పొగలు రావడంతో డ్రైవర్‌విషయాన్ని గమనించి అప్రమత్తమై స్థానిక స్టేషన్ సమీపంలో రైలును నిలిపివేడం జరిగింది. దీంతో ఎంజరిగిపోతుందో అని భయాఆందోళనతో ప్రయాణికులు రైలుదిగి పరుగులు తీసినట్లు తెలిపారు. జరిగిన సాంకేతిక లోపాన్ని తెలుసుకొని సరిచేయడం, పొగలు ఆగిపోవడం, ఎవరికి ఎటువంటి అపాయం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రు వర్థంతి



గార్ల, మే27 ప్రభాతవార్త:

దేశ తొలిమాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రు వర్థంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రు 57వ వర్థంతిని పురష్కరించుకొని శనివారం మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో స్థానిక నెహ్రుసెంటర్‌లో నెహ్రు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా మండల అద్యక్షులు ధనియాకుల రామారావు మాట్లాడుతు తొలి ప్రధానిగా దేశాభివృద్ధికి ఎనలేని సేవలు చేసి ప్రపంచ దేశాలకు ధీటుగా నిలుపుటకు ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటి పాలకులు ప్రజల ఓట్లతో గెలిచి అధికారం చేపట్టి దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి స్వలాభాపేక్షయేగా పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కాని ఆనాడు జవహర్‌లాల్ నెహ్రు సొంత ప్రయోజనాలను విడనాడి బడుగు బలహీన వర్గాల అభివృద్ధియే ద్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి నిస్వార్థంగా ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకొని వాటి సాధనకోసం ప్రతిఒక్కరం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీఎంపిపి,ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, సుందర్, గుడిచుట్టు నవీన్, దీకొండరాము, తదితరులున్నారు.

## రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడలకు ఎన్టీఆర్ లెజెండ్రీ నేషనల్ అవార్డు ప్రధానం

కొత్తగూడెం టౌన్, మే 27 - ప్రభాతవార్త:

రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు రేపు సామాజిక సేవా రంగం విభాగంలో ఎన్టీఆర్ లెజెండ్రీ నేషనల్ అవార్డు ఇవ్వనున్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో ఆదివారం జరిగే అవార్డు ఫంక్షన్‌లో ఈ అవార్డు ఇవ్వనున్నారు. ఫీల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌనినసల్ ఆఫ్ ఇండియా తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సామాజిక సేవా రంగంలో డాక్టర్ గడల శ్రీనివాసరావు చేస్తోన్న సేవలకు గాను ఎఫ్‌టీసీ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా, వర్మ సాకాలపాటి వెల్లడించారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు

త్రిపురారం,27మే,ప్రభాతవార్త:

క్రీడలు దేహదారుఢ్యంతోపాటు, స్నేహ సంబందాలను పెంపొందిస్తా యని సర్పంచ్ నామ రాజు అన్నారు.మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో సిపిఎల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసేం దుకు ఇలాంటి టోర్నమెంటులు దోహదపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించ డానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన సంఘటన శనివారం తెల్లవారుజాము 3 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామానికి చెందిన తాళ్ళ వినోద్ (30)అనే యువకుడు సారపాకలోని తన మిత్రుడిని కలిసి తిరిగి ఏపీ39కే ఎల్7152 అనే నెంబర్ కలిగిన ద్విచక్రవాహనంపై తన ఇంటికి బయలుదేరాడు. భద్రాచలం బ్రిడ్జి దిగువ ప్రాంతంలో ఉన్న స్పీడ్ బ్రేకర్‌లను గమనించలేక ఒక్కసారిగా ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో తల భాగానికి బలమైన గాయం కావడంతో సంఘటన ప్రదేశంలో ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు వినోద్ మణుగూరులోని సింగరేణి నందు తాత్కాలిక ఉద్యోగిగా (డంపర్ ఆపరేటర్‌గా) పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, అతని భార్య మౌనిక సంఘటన ప్రదేశానికి చేసుకుని కన్నీరుమన్నీరుగా విలపించారు. మృతుడి భార్య మౌనిక గర్భవతి కాగా .. ఇటీవల అతని తండ్రి వెంకటేశ్వర్లు చనిపోయారు దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని బంధువుల బోరున విలపించారు. మృతుని భార్య మౌనిక ఫిర్యాదు మేరకు భద్రాచలం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## సిపి,ఏసిపిలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో నాయకులు,ప్రజాప్రతినిధులు ఖమ్మం సిపి విష్ణుఎస్ వారియర్,రూరల్ ఏసిపి బసవరెడ్డిని శనివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,ఎంపిటిసిలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌చౌదరి కలిశారు.కామేపల్లి ఎస్సై కిరణ్‌కుమార్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా,కేసులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.లేని యెడల ఆందోళన చేస్తామన్నారు.తొలుత ఆయా అంశాలపై పోలీసు స్టేషన్‌ను మండల పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించాలని నిర్ణయించగా ఈ విషయమై ఏసిపి,సింగరేణి ఎస్సైలు చేసిన విజ్ఞప్తి మేరకు ముట్టడి కార్యక్రమంను వీడి పోలీసు అధికారులను కలిసి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర నరసింహారెడ్డి,సంద్ర వెంకటయ్య,దొడ్ల వేణు,మాలోత్ బావుసింగ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా తరగతులను పర్యవేక్షించిన భద్రాచలం డీడీ

పాల్వంచ, మే 27 - ప్రభాతవార్త:



పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచలో నిర్వహిస్తున్నారు. శనివారం శిక్షణ పొందుతున్న విద్యార్థుల తరగతులను గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ భద్రాచలం హెచ్ డేవీడ్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం చకనకటి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గణితం ఫెయిల్ అయిన విద్యార్థులను ఉద్దేశించి అన్ని సబ్జెక్టు పాస్ కావానలి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బుచ్చి రాములు, డిప్యూటీ వార్డెన్ కే.రామనాథం, వెంకటేశ్వర్లు, వి.రఘు, బి.శంకర్, ప్రమోద్, హరిసింగ్, డి.డాకు, గన్నా తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి

ముదిగొండ, మే 27, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో వల్లంకొండ అశోక్ (26) అనే యువకుడు వారి పశువులను మెపటానికి పొలానికి మధ్యాహ్నం సమయంలో త్రాగునీరు కోసమని వ్యవసాయ భావిలోకి దిగి బాటిల్లో నీళ్ళు ముంచుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి భావిలో పడిపోయాడని మృతుని కుటుంబ సభ్యులు ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## యువకుడి ఆత్మహత్య యత్నం



వైరా, మే27,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ బిసి కాలనీకి చెందిన గోలి కృష్ణ అనే యువకుడు ఆర్థిక సమస్యలు తాళలేక వైరా రిజర్వాయర్‌లో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ముందుగా రిజర్వాయర్ ఆనకట్ట వద్దకు చేరుకున్న యువకుడు కృష్ణ తన సెల్‌ఫోన్‌లో 100 డయల్ చేసి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. దీంతో వెంటనే స్పందించిన బ్లూకోర్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రిజర్వాయర్‌లో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ యువకుడిని తాళ్ళ సహాయంతో కాపాడారు. ఆర్థిక సమస్యలు తాళలేకనే ఆత్మహత్యకు పాల్పడ్డారని యువకుడు తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. ఆత్మహత్య యత్నం సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## వివాహిత యువతి ఆత్మహత్య

కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:

వివాహిత యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం నెమలిపురిలో శనివారం చోటు చేసుకున్నట్లు సమాచారం.యువతి (26) అత్తవారింటి వద్ద జరిగిన కుటుంబ కలహాలను దృష్టిలో ఉంచుకొని పుట్టింటికి వచ్చి ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు ద్వారా తెలిసింది.మనస్థాపన చెంది వివాహిత యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది.

## 20 కేజీల నిషేధిత ఎండు గంజాయి పట్టివేత



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కొత్తగూడెం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పర్యవేక్షణలో భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిబ్బంది శనివారం ఉదయం కూనవరం రోడ్డు వద్ద జరిపిన వాహన తనిఖీలలో సుమారు 20 కేజీల ఎండు గంజాయి పట్టుపటింది. ఎండు గంజాయిని, రవాణాకు ఉపయోగించిన కారును సీజ్ చేసి గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు. ఈ తనిఖీల్లో జిల్లా అదికారులైన డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ గణేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, భద్రాచలం ఎస్‌హెచ్‌వో ఎస్కై రహిమున్నీషాభేగం, సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం -కాంగ్రెస్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని టేకులచెరువు పంచాయతీలో శనివారం వందరోజుల కూలీలకు బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు కృష్ణరెడ్డి, పిసిసి మెంబర్ తాళ్లూరి చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ నాయకులు కణితి కృష్ణ మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రవేశ పెట్టిన పథకం కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకాన్ని నీరు కారుస్తుంది అని అన్నారు. కనీసం ఉపాధి కూలీల కోసం మంచినీటి సౌకర్యం కల్పించలేదని, ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగలే ప్రమాదం ఉందని అన్నారు. కనీసం టెంట్లు కూడా లేవని, ప్రమాదవశాత్తు ఏమన్న జరిగితే మెడికల్ కిట్లు కూడా లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూలీలకు కనీసం రూ.400 రోజువారి కూలీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.కాజామియా, కారం శ్రవణ్, కామేశ్వరి, ఉండేటి వెంకన్న, తేజావత్ హరీష్, రామకృష్ణ, పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ అహ్మద్ నదీమ్‌ను కలిసిన సానికొమ్ము

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



లేబర్ కమిషనర్ అహ్మద్ నదీమ్ ఐఏఎస్‌ని హైదరాబాద్‌లో వారి కార్యాలయంలో శనివారం ఉదయం బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జి రాంబాబు, వేజ్ బోర్డ్ ఛైర్మన్ పి.నారాయణలతో కనీస వేతనాల సలహా మండలి కమిటీ మెంబర్ సానికొమ్ము శంకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అనంతరం కమిషనర్ అహ్మద్, కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చారు.

## కుంజా శ్రీరాములు భౌతికఖాయానికి నివాళులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని పాత బండారిగూడెం గ్రామానికి చెందిన కుంజ శ్రీరాములు(53) శుక్రవారం వడ దెబ్బతో మృతి చెందాడు. మృత దేహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ శనివారం ఆపత బండారి గ్రామంలో సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. మృతుడు శ్రీరాములు సిపిఐ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు బల్ల సాయికుమార్, నుముల రామిరెడ్డి, కుంజ సత్తిబాబు, రాచకొండ సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎదురుకాల్పులు

### -ఒక జవాన్ మృతి, ఇద్దరు గ్రామస్తులకు గాయాలు

చర్ల ప్రభాతవార్త:

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా పఖంజూర్ బార్‌గావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఒక జవాను మృతి చెందగా ఇద్దరు గ్రామస్తులకు గాయాలయ్యాయి. మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంతో మెంధ్రా అడవుల్లో బిఎస్ఎఫ్, పోలీసుల సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఘటనా ప్రాంతానికి బయలు దేరిన పోలీస్ అధికారులు, వైద్య బృందం వివరాలు వెల్లడించిన పఖంజూర్ సబ్ డివిజనల్ అధికారి రవికుజూర్, మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం.

## మావోయిస్టు కొరియర్లు అరెస్టు

### -రూ.2వేల నోట్లు రూ.6లక్షల నగదు స్వాధీనం

చర్ల, ప్రభాతవార్త ::



పోలీసులు తనిఖీల్లో రూ.2వేల నోట్లు ఆరు లక్షల నగదును తరలిస్తున్న ఇద్దరు మావోయిస్టు కొరియర్లు అరెస్ట్. బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో పోలీసులు తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకుల వద్ద ఆరు లక్షల నగదు, 11 వివిధ బ్యాంకుల పాస్ బుక్కులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు కమాండర్ మల్లేష్ ఆదేశాల మేరకు తనకు సంబంధించిన వ్యక్తుల ఖాతాలలో డబ్బు జమ చేసేందుకు బీజాపూర్ వచ్చి వెళ్తున్న ఇద్దరిని మావోయిస్టు కొరియర్లుగా పోలీసులు గుర్తించారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు ఎనిమిది లక్షలు కొరియర్లకు మావోయిస్టు కమాండర్ మల్లేష్ అప్పగించారని మొత్తం ఎనిమిది లక్షల్లో రూ.1,86,000 వివిధ బ్యాంకుల్లో జమ చేసిన కొరియర్లు తిరిగి వెళుతుండగా అదుపులోకి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు, మిగతా ఆరు లక్షల నగదును వారు తదుపరి రోజుల్లో జమ చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## రాష్ట్రపతి ముర్మును అవమానించిన బీజేపీ ప్రభుత్వం

### -టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవానికి భారత దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును బీజేపీ ప్రభుత్వం పిలవకపోవడం ఆదివాసీలను అవమానించినట్లేనని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తెల్లం నరేష్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈనెల 28వ తేదీన కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలవకపోవడాన్ని ఆయన తప్పు బట్టారు. దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి ముర్మును బీజేపీ ప్రభుత్వం ప్రారంభోత్సవానికి పిలవకుండా అవమానించిందని ఆయన అన్నారు.

## భద్రాచలంలో మేఘా గ్యాస్ సేవలు ప్రారంభం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని మేఘా గ్యాస్ సేవలు శనివారం ప్రారంభం అయ్యాయి. భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న వాణి పెట్రోల్ బంక్‌లో మేఘా గ్యాస్ సిఎన్‌జి స్టేషన్‌ను ఫిల్లింగ్ స్టేషన్ యజమానురాలు వాణికుమారి, మేఘా గ్యాస్ ఖమ్మం ఇంచార్జ్ వంశీ ప్రారంభించారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5వ సిఎన్‌జి స్టేషన్.



## పొంగులేటి నిర్వహించిన ర్యాలీకి తరలివెళ్లిన అభిమానులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:




గిరిజన రైతులకు పోడుభూములకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెంలో నిర్వహించిన ర్యాలీకి దుమ్ముగూడెం మండలం నుండి పొంగులేటి వర్గీయులు, అభిమానులు శనివారం భారీగా తరలివెళ్లారు. ఎన్నో సంవత్సరాలుగా పోడు భూమి ఆధారంగా జీవిస్తున్న గిరిజన రైతులకు ప్రభుత్వం వెంటనే పోడు పట్టాలు ఇవ్వాలని పొంగులేటి వర్గీయుడు పూజారి సూర్యచంద్రరావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం నుండి పలు గ్రామాల్లో కార్యకర్తలు, అభిమానులు కొత్తగూడెంలో జరిగే ర్యాలీకి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం సర్పంచ్ వర్స శివరామకృష్ణ, కనుకు గోపాలకృష్ణ, దేగల విజయరావు, పొలగాని అంజిబాబు, కురసం ముత్తయ్య, కారం రమేష్, వర్స లక్ష్మయ్య, కల్లూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్

### -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పినపాక ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ కనబరుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మండలంలో శనివారం పర్యటించిన రేగా కాంతారావు పలు రహదారుల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొట్లపల్లి వరకు సుమారు రూ.కోటి 42 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, మారేడు గుంపు వాగుపైన సుమారు రూ.30లక్షలతో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు.గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని పల్లె ప్రగతి పారిశుధ్యం డంపింగ్ యార్డ్ వైకుంఠధామాలు ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీటి సరఫరా మన ఊరు మన బడి కింద ప్రతి గ్రామంలో పాఠశాలల పునర్నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. అందులో భాగంగా ప్రణాళికబద్ధంగా సిసి, బీటీ, రహదార్ల మంజూరు చేసి వాటిని పూర్తిచేసేలా చూస్తున్నామన్నారు. అనంతరం ఏడువుల బయ్యారంలో గల ప్రాథమిక దసహకార సంఘం కార్యాలయంలో రైతులకు ప్రభుత్వం అందించిన జీలుగు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, జడ్పీటీసీ దాట్ల సుభద్రాదేవి, వాసుబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, సహకార సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, సర్పంచులు గోగ్గెల నాగేశ్వరరావు, సుపా నాగభూషణం, కలేటి సునీల్, ఎంపీటీసీలు చింతపంటి సత్యం, కాయం శేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొలిశెట్టి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ కామేశ్వరరావు, మన్యం మనుగడ ఆర్ఎం దామోదర్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ భవాని శంకర్, దాట్ల వాసుబాబు, బొలిశెట్టి నరసింహారావు, బుల్లి బాబు, రాయల సత్యనారాయణ, బెడద సురేందర్, గొంది భూషణం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్యం

## - తిరుమలపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా....-సీసీ రోడ్లు శంకుస్థాపనలో కమల్‌రాజు





చింతకాని, మే 27, ప్రభాతవార్త : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. శనివారం మండలంలోని తిరుమలాపురం గ్రామంలో రూ. 26లోలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కమల్‌రాజు మాట్లాడుతూ.... తెలంగాణ మాత్రం గ్రామాల అభివృద్ధికి కృషి చేయడంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు గ్రామంలో ప్రతి గడపకు చేరాయన్నారు. దేశానికిపట్టుకరొమ్మల్లాగా గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలపిఆరు. అంతకుముందు నాగిలిగొండ గ్రామ సర్పంచ్ చాట్ల సురేష్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, సర్పంచ్ బండి రమాదేవి, వైస్ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, సర్పంచ్ బండి రమాదేవి, వైస్ ఎంపీపీ గురిజాల హన్మంతరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, బారాస నాయకులు మంకెన, రమేష్, బండి రామారావు, బొడ్డు వెంకటరామారావు, గోగుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని కార్పొరేటర్లకు కట్టబెడుతున్న బీజేపీని గద్దె దించాలి:పోతినేని



చింతకాని, మే 27, ప్రభాతవార్త : దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న బీజేపీ గద్దె దించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి నాగులవంచ వంకాయలపాటి రామయ్య ఫంక్షన్‌హాల్‌లో తోటకూరి వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన పాతర్లపాడు జోన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని పోతినేని మాట్లాడుతూ.... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యువతను విస్మరిస్తుందని, సంవత్సరానికి కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని యువతకు ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. సీపీఐ(ఎం) అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంలో నిరుద్యోగం గణనీయంగా తగ్గిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన పంట నష్ట పరిహారం డబ్బులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వారంలో పరిహారం అందిస్తామని చెప్పి నేటికి 2నెలలు పైబడిన ఇంత వరకు పరిహారం అందలేదని విమర్శించారు. రైతులు పంట నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు తక్షణమే గోడౌన్‌లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి, జానకిరాములు, దేశబోయిన ఉపేందర్, కాటబత్తిని వీరబాబు, వంగా గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రూ.75లక్షలతో సెంట్రల్‌లైటింగ్‌కు భూమిపూజ

## -పట్టణాభివృద్ధి పై ప్రత్యేకదృష్టి





మధిర,మే27,ప్రభాతవార్త

మధిర పట్టణంలోని ప్రధాన మార్కెట్ వీధిలో రోడ్డు విస్తరణ, సెంట్రల్‌లైటింగ్ పనులను శనివారం మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలతతో కలిసి జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ భూమిపూజ చేసారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి గాను ముఖ్యమంత్రి మంజూరు చేసిన ప్రత్యేకనిధులు రూ.75లక్షలతో ఈపనులను చేపట్టనున్నారు. పట్టణంలోని తెలంగాణతల్లి విగ్రహం ప్రాంతం నుండి టివిఎం పాఠశాల వరకు గల ఈప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా 35అడుగులతో సిసిరోడ్డు విస్తరణ, 25 సెంట్రల్‌లైటింగ్ పోల్స్‌తో పనులను చేపట్టనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి గాను జిల్లా పరిషత్‌ఛైర్మన్ నేతృత్వం లో రాష్ట్రరవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషితో రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్, పురపాలకశాఖమంత్రి కెటిఆర్‌లు ప్రత్యేకదృష్టిసారించి నిధులను మంజూరు చేయడం జరుగుతోందన్నారు. మధిర మున్సిపాలిటీని సుందరంగా, స్వచ్ఛతగా తీర్చిదిద్దే దుకు అన్నిరకాల చర్యలు చేపడుతు న్నామని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ఛై ర్పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి, కమీషనర్ అంబటిరమాదేవి, ఎఇ వై. నరేష్‌రెడ్డి, కౌన్సిలర్‌లు వైవిఅప్పారావు, మాధురి, మల్లాది వాసు, మునుగోటి వెంకటేశ్వర్లు, అరిగెరజని, ఇక్బాల్, సొసైటిఛైర్మన్‌బిక్కిప్రసాద్, బిఆర్ఎస్‌నాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలలో సిసిరోడ్లకు భూమిపూజ : మండల పరిధిలోఇన బుచ్చిరెడ్డి పాలెం, కృష్ణాపురం, వెంకటాపురం గ్రామాలలో ప్రత్యేకనిధులతో చేపట్టనున్న సిసిరోడ్లపనులకు జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ భూమిపూజలు చేసారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

## అలంకారప్రాయంగా కొనుగోలు కేంద్రాలు : కాంగ్రెస్



మధిర,మే27,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రచారార్బాటంగా ఏర్పాటుచేసిన దాన్యం, మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయని కాంగ్రెస్‌పార్టీ నాయకులు విమర్శించారు. మధిరపట్టణంలోని మార్కెట్‌యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను శనివారం కాంగ్రెస్‌పార్టీ బృందం పరిశీలించింది. రైతులు నాయకులకు తమ ఆవేదనను వ్యక్తంచేసారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, కిసాన్‌ఖేత్ అధ్యక్షుడు దుంపావెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు అధికారులు నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పండిన పంటలో 80శాతం మంది రైతులు ఇప్పటికే దళారులకు అమ్ముకున్నారని, రైతుల కోసం ఏర్పాటుచేసామన్న ప్రభుత్వం, అధికారుల మాటలు విని కొనుగోలు కేంద్రాలకు వస్తే వారం రోజులుగా తేమశాతం ను బూచీగా చూపుతూ ఒక్కక్వింటా మొక్కజొన్నలు కొనుగోలు చేయలేదని అన్నారు. పంటను అమ్ముకోలేక, తెచ్చిన మొక్కజొన్నలను కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం మంచినీరుకూడా ఇక్కడ అందుబాటులో లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. అధికారులు తమపంటను పరోక్షంగా దళారులకు అమ్ముకోవాలనే విధంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు లు చేసారని, తక్షణమే రైతుల వద్దనున్న పంటను కొనుగోలు చేయాలని కాంగ్రెస్‌నాయకులు డిమాండ్‌చేసారు. దారాబాలరాజు, పులిబండ్లచిట్టిబాబు, కర్నాటిరామారావు, మాగంప్రసాద్, లతో పాటు పలువురు ఉన్నారు.




## వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలి



కురవి, మే27, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి ఇచ్చే ఆసరా పెన్షన్ రూ.10వేలకు పెంచాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాజా కోరారు. శనివారం రడం గౌరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పెరిగిన ధరలకు అనుగుణంగా లేదని విమర్శించారు. రాష్ట్రంలో వికలాంగులు 43శాతం ఉన్నారని జనాభా ప్రతిపాదికన 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశా రు. వికలాంగులకు సంక్షేమ పథకాలు, రాజకీయ రిజర్వేషన్లు తక్షణమే అమ లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ముత్తినేని సీతారామయ్య, కందిపాటి ఉమేష్, ముత్తయ్య, అబ్బల్, బత్తిని వెంకన్న, ఇర్రి యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్ రూరల్, మే27, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య కోరారు. శనివారం మొట్లతండా పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ సుమన్, కార్యదర్శి శివప్రసాద్‌కు సిబ్బందితో కలసి వినతిపత్రాన్ని అందజేశారు. పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరన చేయాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ వేతనాన్ని అమలు చేయాలన్నారు. ప్రతినెలా రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతి సిబ్బందికి 5లక్షల ఇన్సూరెన్స్, 10లక్షల ప్రమాదభీమా కల్పించాలన్నారు. వారికి అవసరమైన సామాగ్రిని అందజేయాలన్నారు. సిబ్బందిపై రాజకీయ నాయకుల వెదిరింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకట్‌రెడ్డి, గ్రామస్థులు నారాయణ, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

## డెత్ రిపోర్టు ఉంటేనే ఓటును తొలగించాలి

మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త



ఓటును తొలగించేందుకు మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ స్పష్టం చేశారు. శనివారం ఓటర్ల జాబితాపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఫారం 6లో పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులతో చర్చించారు. తొలగింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ మరణధృవీకరణ పత్రం ఉంటేనే పేరును తొలగించాలన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో పరిశీలన చేయాల్సిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, తహశీల్దారు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## 29న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ

మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త

ఈ నెల 29న ఉదయం 10.గంటలకు మహబూబా బాద్‌లోని కోర్టు సెంటర్‌లో నిర్మించిన తెలంగాణ అమర వీరుల స్థూపాన్ని ప్రొఫెసర్ కొదండరాం ఆవిష్కరించ నున్నట్లు స్థూపం నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆవిష్కరణ వేడుకకు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతి నిధులు, ప్రముఖులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు.




## ధరణి పోర్టల్ పనితీరుపై అభిప్రాయ సేకరణ

భూపాలపల్లిరూరల్, మే27, ప్రభాతవార్త



ధరణి పోర్టల్ పనితీరుపై రైతుల నుండి సాధిక ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ అభిప్రాయాలను సేకరించారు. భూపాలపల్లి మండలంలోని శ్యాంనగర్, కొంపల్లి, గొర్లవీడు గ్రామాలలో శనివారం సమావేశం నిర్వహించి ధరణి పోర్టల్ పనితీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధరణి పోర్టల్ ఆన్‌లైన్ విధానంను రద్దు చేసి ఆఫ్‌లైన్ విధానంలో ధరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. రైతుల నుండి సేకరించిన అభిప్రాయాలను హైకోర్టుకు నివేదిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బుక్యా కిరణ్, సమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌కు ఘన సన్మానం

భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్యను ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో శనివారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా గనికి తొలి సారిగా వచ్చిన సందర్భంగా బడితెల సమ్మయ్యకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్మికులతో కలిసి వారు గనిలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పిట్ సెక్రటరి బావనపల్లి కుమారస్వామి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించగా, బడితెల సమ్మయ్యను శాలువా కప్పి కిరీటం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టుపల్లి సమ్మిరెడ్డి, జూపాక శ్రీనివాస్, శంకర్, ఒరుగంటి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించాలి

భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరిరామయ్యపల్లి, మైపల్లి, మహబూబ్‌పల్లి 09, 10వ వార్డులో చేపట్టిన శానిటేషన్ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, మురికి కాలువలు, ఇంటి చుట్టూ వ్యర్థ పదార్థాలు లేకుండా చూసుకోవాలని, లేని పక్షంలో రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్‌లు బద్ది సమ్మయ్య, తొట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## బీమా శ్రీధర్ గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

కొత్తగూడెం టౌన్, మే 27 - ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి - బీఆర్ఎస్ నాయకుడు బీమా శ్రీధర్‌ల నూతన గృహ ప్రవేశ వేడుకను శనివారం నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేసి బీమా శ్రీధర్, శ్రీవల్లి దంపతులను అభినందించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు





సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, అన్వర్‌పాషా, కోలాపురి ధర్మరాజు, ఎంఏ రజాక్, ఎండీ రజాక్, కాపు కృష్ణ, రావి రాంబాబు, కొట్టి వెంకటేశ్వర్లు, బోడ గణేష్, పూర్ణ, వాసు, అరుణ్, అశోక్, మున్నా, ఈశ్వర్, రామన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త

జిల్లాలో ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి కొనుగోలు, పురోగతిపై అధికారులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 1 లక్ష 20 వేల టన్నుల మెట్రిక్ ధాన్యం అంచనా ఉండగా ఇప్పటి వరకు 185 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 23557 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 25 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందని, 33 వేల మెట్రిక్ టన్నులను రైస్ మిల్లులకు రవాణా చేశామని అన్నారు. రానున్న రోజులలో వచ్చే ధాన్యం తాత్కాలిక గోదాములకు తరలించాలని సూచించారు. రైతులు ధాన్యంను ఆరబెట్టి చెత్త తాలు లేకుండా శుభ్రమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏలాంటి ఆందోళనకు గురి కావల్సిన అవసరం లేదని




అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటను పూర్తి స్థాయిలో చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యంను కొనుగోలు చేస్తామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు ముందుగానే ధాన్యంను తనిఖీ చేయాలని, కొనుగోలులో నిర్లక్ష్యం వహించినా రైతులకు ఇబ్బందులు కలిగించినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం, డీఎం సివిల్ సప్లై రాఘవేందర్, డిసిఎస్ఓ వాజిద్‌అలీ, డిసిఓ మద్దిలేది, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

### సమగ్ర సంక్షేమ చట్టం, క్రమబద్ధీకరణ

## హామీలు అమలు కోసం పోరాడుదాం

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, మే 27 - ప్రభాతవార్త: అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర, సంక్షేమ చట్టం, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ హామీలు అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సాధించే సత్తా కేవలం సీపీఐకే ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వచ్చేనెల 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచారంలో భాగంగా శనివారం హమాలీ కార్మికుల అడ్డా, మున్సిపల్ కార్మికుల అడ్డాలో జరిగిన సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ సంక్షేమ చట్టం సీపీఐ కృషి ఫలితమేనని, ఈ తరహాలోనే అసంఘటిత రంగంలో పనిచేస్తున్న



కార్మికులకు సంక్షేమ చట్టం కోసం కేంద్రంపై ఒత్తిడి తెసునతన్నామన్నారు. సీఎం కేసీఆర్ కాంట్రాక్టు, అవుట్ సోరిసంగ్ కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన క్రమబదీనదకరణ హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడినడ, గెద్దాడ నగేష్, హమాలీలు పాల్గొన్నారు.

# మైలారం ప్రాంతంలో రైతులకు పట్టాలివ్వాలి

- ఎమ్మెల్యే వనమా

## వెంకటేశ్వరరావు ఆదేశం



లక్ష్మీదేవిపల్లి, మే 27 - ప్రభాతవార్త: సాగు చేసుకుంటున్న రైతులందరికీ వ్యవసాయ భూమికి పట్టాలు ఇవ్వాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని మైలారం ప్రాంతానికి చెందిన సుమారు 50 మంది రైతులు 700 ఎకరాలు సాగు చేసుకుంటున్నామని, గతంలో మా పేర్లపై ఉన్నప్పటికీ ఇప్పుడు అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని పాత పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో వారు మర్యాద పూర్వకంగా కలిసి వేడుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తహసీల్దార్ నాగరాజు, సర్వేయర్‌ను పిలిపించి మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, జూన్ 5వ తేదీ నుంచి సర్వే నిర్వహించాలని ఏడీ కుసుమకుమారితో ఫోన్‌లో మాట్లాడారు. తమ సమస్యను పరిష్కరించే ందుకు పూనుకున్న ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ భూక్యా సోనా, వజ్జా రాజు, కారం జనార్ధన్, తేజావత్ లాలు పాల్గొన్నారు.




## చేతిపంపుల ఏర్పాటుతో గొత్తికోయ గ్రామంలో హర్షాతిరేకాలు

ములకలపల్లి, మే 27 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాచన్నగూడెం పంచాయితీలోని గొత్తికోయ గ్రామంతో పాటు పాతగుండాలపాడులోని మరో ఆదివాసీ గ్రామంలో చేతిపంపులు మరమ్మతులకు గురయ్యాయి. అవి పాడై చాలా రోజులు అయినప్పటికీ ఎవరూ స్పందించక పోవడంతో ఎంపీడీవోను ఆయా గ్రామాల ఆదివాసీలు, గొత్తికోయలు ఆశ్రయించారు. దీంతో ఎంపీడీవో శ్రీనివాసరావు ఆ గ్రామాల్లో మరమ్మతులకు గురైన చేతిపంపులను చూసి వాటిని వెంటనే బాగుచేయించి తిరిగి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో ఆయా గ్రామాల గొత్తికోయల, ఆదివాసీలు ఎంపీడీవో, రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి, పాతగుండాలపాడు సర్పంచ్‌ల పనితీరు పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు 3 ప్రత్యేక బస్సులు

కొత్తగూడెం టౌన్, మే 27 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో గెలుపొందిన 102 మంది పురుషులు, 54 మంది మహిళలను ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు తరలించేందుకు 3 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. కొత్తగూడెం డిపో నుంచి ఈ బస్సులను ఎల్‌బీ స్టేడియం వరకు నడపనున్నట్లు జిల్లా క్రీడల అధికారి సీతారాం తెలిపారు. జెండఊ ఊపి ఆయన ఈ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్‌కుమార్, సిబ్బంది తిరుమలరావు, లక్ష్మయ్య, పీఈటీ, పీడీలు ప్రేమ్ కుమార్, వేణుగోపాల్, నరేష్, మంగీలాల్, సుజాత, సీతాదేవి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ స్టెల్లా తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకప్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 27 - ప్రభాతవార్త: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్ తెలిపారు. ఇటీవల కొత్తగూడెంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన సీఎం కప్ జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పలు మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని పలు విభాగాల్లో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి గెలుపొందారు. వారిలో 57 కేజీల విభాగంలో ఇల్లెందుకు చెందిన నీరజ్, 74 కేజీల విభాగంలో మణుగూరుకు చెందిన జంపన్న, 86 కేజీల విభాగంలో పాల్వంచకు చెందిన వెంకటప్రసాద్‌లు ఉన్నారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడనున్నారు. వీరిని జిల్లా క్రీడల అధికారి సీతారాం, అసోసియేషన్ చైర్మన్ కాపు కృష్ణ, అధ్యక్షుడు దామోదర్, కాశీహుస్సేన్, మొగిలి, పలువురు కోచ్‌లు అభినందించారు.



## ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

జూలూరుపాడు, మే 27 - ప్రభాతవార్త:



పాలన విస్మరించిన పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను మరింత చైతన్యవంతం చేసి పాలకులకు బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో ప్రజా గర్జన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శనివారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, వైఫల్యం చెందారని, దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి వారిని మరింత ధనవంతులుగా అభివృద్ధి చేస్తున్నారని, మోదీ గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్‌కే నాగుల్ మీరా, చింతా స్వరాజ్‌రావు, వీరభద్రం, మహేష్, వెంకటేశ్వర్లు, శివ, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భరోసా యాత్రకు బయల్దేరిన పొంగులేటి అభిమానులు

చంద్రుగొండ, మే 27 - ప్రభాతవార్త:



పోడు రైతులకు పట్టాలివ్వాలని పోడు భరోసా యాత్రకు కొత్తగూడెం భారీ ఎత్తున తరలి వెళ్లిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు శనివారం సుమారు 40 ఆటోలు, కార్లలో 500 మంది పైగా భరోసా యాత్రకు వెళ్తున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు భోజ్యా నాయక్, కృష్ణారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో తలపెడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోడు రైతులు అందరకు పట్టాలు ఇవ్వాలని వారికి మద్దతుగా జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చే కార్యక్రమానికి బయలేదరినట్లు తెలిపారు. శ్రీనివాసరెడ్డి ప్రజల కోసం పోరాటం చేయడం ప్రజా సమస్యల పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి శ్రీనివాసరెడ్డి అభిమానులు వేల సంఖ్యలో వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీనివాసరెడ్డి అభిమానులు సారేపల్లి శేఖర్, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, ద్రోణవెల్లి చలపతిరావు, చేపలమడుగు ప్రసాద్, రాముడు, నున్నా వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, వైస్ ఎంపీపీ నరుకుల్లా సత్యనారాయణ, కిరణ్‌రెడ్డి, రాందాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల జేపీసీ నూతన కార్యవర్గం ఏర్పాటు

ములకలపల్లి, మే 27 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీల సిబ్బంది శనివారం మండల జేపీసీగా ఏర్పడి నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. మండల జేపీసీ అధ్యక్షునిగా గంటా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చల్లర జయరాజు, ఉపాధ్యక్షులు చిక్కుల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా మరీదు రామసురేష్, కార్యదర్శిగా చిటిక రామకృష్ణ, కోశాధికారిగా గుగులోతు శంకర్‌లతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జేపీసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పంచాయతీల్లో పనిచేసే సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటాల్లో భాగంగా ఆ సమస్యలను పరిష్కరించుకునే దిశగా జేపీసీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని కార్యవర్గం తెలిపింది. రాష్ట్ర జేపీసీ సభ్యులు అవులూరి రాంబాబు, సాయిరత్న, జిల్లా జేపీసీ సభ్యులు సుంకర కృష్ణ, ప్రసాద్, గద్దల మహేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి కూలర్, పుస్తకాలు అందజేత

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 27 - ప్రభాతవార్త: స్థానిక జిల్లా గ్రంథాలయానికి దాతలు పుస్తకాలను, కూలర్‌ను శనివారం వితరణగా అందించారు. గ్రంథాలయంపై ఆధారపడి చదువుకొని పంచాయతీ కార్యదర్శిగా నియమితులైన జి.రవి, లైన్‌మెన్‌గా ఉద్యోగం సాధించిన జి.రాజేష్ సోదరులు రూ.5 వేలు విలువ చేసే కూలర్‌ను అందించారు. అదే విధంగా రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుడు ఎస్.ప్రభాకర్ రూ.2 వేలు విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. వీటిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండి గల రాజేందర్ చేతుల మీదుగా గ్రంథ పాలకురాలు మణిమృధులకు అందించారు. మంతపురి రాజుగౌడ్, గ్రంథాలయం సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.



# ఆరోగ్య నిధులకు అనారోగ్యం ?

**ఐఎఎస్ అధికారులున్నా**
**నాణ్యతా ప్రమాణాలెక్కడ**
**ఫైనల్ బిల్లు చెల్లించలేదంటున్న**
**ఇంజనీర్లు**
**ఆ బిల్లు ఇచ్చాక క్వాలిటీని అందిస్తారా**
**ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలపై**
**పెరుగున్న అసంతృప్తి**

అశ్వారావుపేట/దమ్మపేట ఏజన్సీ:ప్రభాతవార్త

నేషనల్ హెల్త్ మిషన్ నెత్తిన ఐటిడిఎ వారు కుచ్చుటోపీ పెట్టారా ? అంటే.,ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాల పనితీరుని గమనిస్తే అవుననే అనిపిస్తుంది. దమ్మపేట మండలం ముష్టిమండ హెల్త్ సెంటర్ భవన నాణ్యతా ప్రమాణాల విషయంలో ఇక్కడ లోపాలు జరిగాయని సాక్షాత్తూ కొందరు ఇంజనీర్లే పరోక్షంగా అంగీకరిస్తున్నారంటే., మరి జాతీయ ఆరోగ్య మిషన్ వారి నిధులకు వీళ్ళు చెదలు పట్టించినట్లే కదా. ఆ పరోక్ష అంగీకారమేంటో కాస్త చర్చిద్దాం. శనివారం నాడు మా దమ్మపేట ప్రభాతవార్త ప్రతినిధి.,సంబంధిత ఓ ఇంజనీర్‌కి ఫోన్ చేసి మాట్లాడారు. " ముష్టిమండ ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నాణ్యత విషయంలో మీరేవిధమైన నిర్ణయం తీసుకుంటున్నారు". ఇది ప్రశ్న. దీనికి ఆ ఇంజనీర్ సమాధానం ఇలా ఉంది. " ఇంకా ఈ భవన నిర్మాణానికి సంబంధించి ఫైనల్ బిల్లు చెల్లించలేదు. అయినా "సరిచేస్తాం". ఈ గ్రామ ప్రజలకి వారిస్తున్న భరోసా ఇది. వారు చెప్పిన ఈ రెండు పాయింట్లలో ఆయనకు తెలియకుండానే లోపాన్ని అంగీకరించేశారు. ఎలా అంటే "సరి చేస్తామన్నారంటే" అక్కడ తప్పు జరిగిందన్నమాట. లోపాలున్నప్పుడు మాత్రమే సరిదిద్దే పరిస్థితి వస్తుంది. ఐతే.,భవనం పూర్తయిపోయి, అందులో కార్యకలాపాలు






గత ఆరుమాసాలుగా నడుస్తుండగా, గోడలు బీటలు వారుతుంటే, బయట ర్యాంపులు పూర్తిగా నాశనమైపోతున్నప్పుడు, టాయిలెట్ నుంచి బయటి సెప్టిక్ ట్యాంకుకు ఇవ్వాల్సిన పైపు కనెక్షన్‌ని ఈరోజు దాకా పూర్తి చేయని పరిస్థితుల్లో., అసలా నిర్మాణంలో విద్యుత్, శానిటేషన్, సిమెంట్, స్టీల్ ఇలాంటి వస్తు నాణ్యతేమిటో కనీసం పర్యవేక్షకులు నిర్మాణ సమయంలో కన్నేయ కుండా ఉంటే.,అసలందులో వాడిన ఈ మెటీరియల్ నాణ్యతేమిటో కనీస అవగాహన లేకుండా.,ఇలా జరిగిన కథని మళ్ళీ మొదటికి తెచ్చి, ఈ మొత్తాన్నీ కొత్తగా నిర్మిస్తారా ? ఏంటి. సరిచేయడమంటే మరి ఇలా చేస్తేనే తప్ప ఇక్కడ సరికాదు. ఇంజనీర్లు ఇంత పనిచేయగలరా.,పూర్తి ప్రక్షాళణ చేపట్టగలరా ? సాధ్య పడేది కాదు. ఇకపోతే వారు చెప్పిన రెండో పాయింట్ ఏమంటే " ఫైనల్ బిల్లు కాలేదుగా ". అంటే కొంత పేమెంట్‌ని కాంట్రాక్టర్‌కి ఇచ్చేశారన్నమాట. సరే ఆవిషయాన్ని పక్కన పెడితే.,ఫైనల్ బిల్లు చెల్లించకపోవడానికీ, నాసిరకం నిర్మాణానికీ సంబంధం ఏమిటి?. ఫైనల్ బిల్లు ఆపినంత మాత్రాన జరిగిపోయిన పనులు తిరిగి వెనక్కి వస్తాయా ? ఫైనల్ బిల్లు ఆపితే వర్కుని ఎంత దారుణంగానైనా పూర్తిచేయవచ్చా ? ఫైనల్ బిల్లు ఇచ్చేసినంత మాత్రాన ఈ సబ్ సెంటర్ " తాజ్‌మహల్" ఐపోతుందా ? అవ్వదుకదా. మరి మీరు ఫైనల్ బిల్లు పెండింగ్‌లో పెడితే ఈ అంశంలో వచ్చే ఫలితాలేంటి ? ఇంకోటి ఆలోచించాలి. ఫైనల్ బిల్లు ఆపుతామన్నారంటే., సరిచేయిస్తామన్నారంటే.,అసలు నిర్మాణ దశలో మీరసలు ఇంజనీర్‌గా కనీస బాధ్యత లేకుండా ఉన్నారనేది మీ జవాబులోనే విదితమవుతున్నది. కాదనగలరా. ఫైనల్ బిల్లులు ఆపేదాకాను, సరిచేసేదాకాను తెచ్చుకున్నారంటే.,మీ శాఖలోని ఇతర సివిల్ వర్కుల మీద కూడా సమాజానికి అనుమానం కలుగుతుంది కదా. మీ డివిజన్‌లోని తత్తిమా సబ్‌సెంటర్స్ భవన నిర్మాణాలపై కూడా ఇదే అభిప్రాయాలు కలుగుతున్నాయి. వాటిని కూడా పరిశీలించి కథనాలను అందించడం జరుగుతుంది.

**ఎన్‌హెచ్ఎం నెత్తిన ఐటిడిఎ టోపీ :**

ఈ అంశంలోకూడా ఐటిడిఎ చిత్తశుద్ధితో ఆత్మవిమర్శ చేసుకోవాలి. జాతీయ హెల్త్ మిషన్ వారు ఎంతో ఉదాత్తతతో నిధులను కేటాయిస్తారు. భవనాల నిర్మాణాల డిజైన్స్‌ని కూడా వాళ్ళే అందిస్తారు. కాంట్రాక్టర్‌కి ఇబ్బంది లేకుండా తగిన డబ్బుని ముందుగానే సంబంధిత ఐటిడిఎ ప్రాజెక్టాఫీసర్ ఖాతాలో డిపాజిట్ చేస్తారు. పనులు పూర్తికాగానే క్షణం ఆలస్యం లేకుండా కాంట్రాక్టర్‌కి బిల్లు చెల్లించబడుతుంది. మరి ఇంత సౌకర్యం ఉన్నప్పుడు, భవన డిజైన్‌ని కూడా ఎన్‌హెచ్ఎం వారే సమకూర్చినప్పుడు, ఆ డిజైన్స్‌కి పూర్తి విరుద్ధంగా ఇలా నాసిరకం నిర్మాణాలు చేపడితే, మరి ఎన్‌హెచ్ఎం నెత్తిన కుచ్చు టోపీ పెట్టినట్లాకాదా ? విజ్ఞులైన ఇంజనీర్లే ఆలోచించాలి.




## విత్తనాల స్టాక్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలి

**-ప్రభుత్వం ఆమోదిత లైసెన్సుడు డీలర్‌ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**-వ్యవసాయ శాఖ అధికారులు**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని విత్తనాలు దుకాణాలను జిల్లా టాస్కఫోర్ట్ బృందం లాల్‌ఛంద్, జిల్లా వ్యవసాయాధికారి దీపక్, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, సీడ్ టాస్కఫోర్స్ ఎస్సై సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా గుప్తా ఎంటర్‌ప్రైజెస్, రామ్‌సాయి అగ్రోస్ దుకాణాలను తనిఖీ చేసి ఇన్వాయిస్, స్టాక్స్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మిర్చి, పత్తి రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి విధిగా బిల్లు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఆమోదిత లైసెన్సుడు డీలర్‌ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలను అరికట్టడానికి అగ్రికల్చర్, పోలీసు సంయుక్తంగా టాస్కఫోర్స్‌లను ఏర్పాటు చేసి, ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా ఇందులో భాగంగానే విత్తన షాపులను, గోడౌన్‌లను తనిఖీ చేశారు. ఈ వానాకాలం సీజన్ ముగిసేంతవరకు విత్తన దుకాణాలపై తనిఖీలు యద్ధేశ్చగా ఉంటాయని తెలిపారు. దీనికి గాను మండల, జిల్లా స్థాయిలలో పలు టీంలను రంగంలోకి దింపారు.

## అభివృద్ధి,సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం**

కరకగూడెం,ప్రభాతవార్త:

అబివృద్ధి సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలుస్తుందని రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అద్యక్షులు శనివారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలతో పాటు,మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు.పిడబ్ల్యూడి రోడ్డు నుండి ఎహెచ్చస్ వట్టంవారిగుంపు పిడబ్ల్యూడి రోడ్డు వయా అరెం వారిగుంపు వరకు సుమారు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కరకగూడెం నుండి చిరుమళ్ల వరకు సుమారు 2 కోట్ల 91 లక్ష్యల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫ్లడ్ డ్యామేజ్,బీటీ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.మేతె గ్రామం నందు పెద్దవాగుపైన 4 కోట్ల 5లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన వంతెనను ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఆర్‌ఎండ్‌బి రోడ్డునుండి గొల్లగూడెం వయా కొత్తూరు మద్య ముక్కటి వాగుపై సుమారు 2 కోట్ల 57లక్షల





రూపాయలతో నూతనంగా నిర్మించిన వంతెనను ప్రారంభించారు.అనంతరం ఆర్‌ఎండ్‌బీ రోడ్డు నుండి గొల్లగూడెం వయా కొత్తూరు వట్టివాగుపై సుమారు 1కోటీ 27 లక్షల రూపాయలతో నూతునంగా నిర్మించిన వంతెనను ప్రారంబించారు.. ఈ సందర్బంగా రేగా కాంతారావు మాట్లాడుతూ..తెలంగాణ సర్కార్ హయాంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఆయన అన్నారు.గ్రామాలలో కనీస మౌళిక సదుపాయలు కల్పించి ప్రజా సంక్షేమానికి పభుత్వం పెద్ద పీట వేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు.గ్రామాల రూపు రేఖలు మారుతున్నాయని అన్నారు.తెలంగాణ సర్కారు అబివృద్ధి మరోపైపు సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తున్నదని అన్నారు.రైతు భీమా రైతు బంధు పథకాలతో రైతులను ఆదుకుంటుందన్నారు గ్రామాల అభివృద్ధికి బారీగా నిధులు వెచ్చిస్తుందని తెలిపారు.దళితులను ఆర్దికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం దళిత బందు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షమ పథకాలతో రాష్ట్రం పురోగౌతి సాగిస్తూ దేశానికి ఆదర్శంగా నిలువడం సీఎంకేసీఆర్ యొక్క గొప్పతనం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చెరువు శిఖం భూమిని ఆక్రమించిన ఇంటూరి హరగోపాల పై చర్యలు తీసుకోవాలి

## మా భూమిలో కాలువ తవ్వి వేధింపులకు గురి చేస్తున్న హరగోపాల్, తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం, మే 27,ప్రభాతవార్త:

చెరవు శిఖం భూమిని ఆక్రమించి ఫామాయిల్ సాగు చేయడమే కాకుండా తన భూమిలోకి వచ్చి వరద కాలువను తవ్వించ వేధింపులకు పాల్పడుతున్న ఖమ్మం మెడికల్ ఏజెన్సీ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి హరగోపాల్ పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన




చింతిరాల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండాపూరం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 101లో గత 60 సంవత్సరాలుగా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, మా పక్కనే ఉన్న భూమి చెరువు శిఖంను ఇంటూరి హరగోపాల్ ఆక్రమించి ఫామాయిల్ సాగు చేశాడని, మా భూమి నుండి వరద కాలువను తవ్వించాడని ఇదే అంశంపై పలు మార్లు హరిగోపాల్ దృష్టికి, రూరల్ మండలం తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోగా, మా భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఒకే సామాజిక వర్గం కావడంతో తహసీల్దార్‌ను అడ్డుపెట్టుకొని మాపై కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఏకపక్ష దోరణితో తహసీల్దార్ వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. సర్వే నెంబర్ 95లో చెరువు శిఖం భూమిని హరగోపాల్ కబ్జా చేస్తే అతనిపై చర్యలు తీసుకోకుండా, మాపై వారిరివురు కలిసి వేధింపులకు పాల్పడటం ఎంత వరకు న్యాయమని వాపోతున్నారు. ఇంటూరి హరగోపాల్, తహసీల్దార్‌ల నుండి మాకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సమావేశంలో నవీన్, ఉపేందర్‌లు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి క్రీడలకు పయనమైన ఖమ్మం క్రీడాకారులు

## -క్రీడాకారులను సాగనంపిన మేయర్, అదనపు కలెక్టర్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :




తెలంగాణ క్రీడా సంబురాలలో భాగంగా హైద్రాబాద్‌లో నిర్వహించే సీఎం కప్ 2023 రాష్ట్ర స్థాయి పోటీలకు ఖమ్మం జిల్లా నుండి సుమారు 220 మంది క్రీడాకారులు సర్దార్ పటేల్ స్టేడియం నుండి పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి నగర మేయర్, అదనపు కలెక్టర్ చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్, షూటింగ్, లాన్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, హాకీ, క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు ఖమ్మం నగర మేయర్ నీరజ, అదనపు కలెక్టర్ స్నేహలతలు టీ షర్టులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు యోజన, క్రీడలు జిల్లా అధికారి పరంధామరెడ్డి కోచ్‌లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46, 47, 48వ డివిజన్‌లో సోమవారం సుడా నిధులు రూ.60లక్షల వ్యయంతో నిర్మించుకున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నం వైష్టవి, ప్రసన్న కృష్ణ, మాటేటి అరుణ నాగేశ్వరరావు, తోట ధనమ్మ రామారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, డివిజన్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, డివిజన్ మహిళలు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ స్వరూపరాణి, ఏఈ నవ్యజ్యోతి, శ్యాంమనోహర్, వర్క్ ఇన్స్పెక్టర్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్క్, ప్లానింగ్ ఫలితాల్లో "హార్వెస్ట్" ఆణిముత్యాలు

ఖమ్మం విద్యావిభాగం, మే 27,ప్రభాతవార్త:



ఇంజనీరింగ్ ఫలితాలలో ఆర్కిటెక్చర్, ప్లానింగ్ విద్యనభ్యసించడానికి ఎన్‌టిఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బి-ఆర్క్ మరియు ప్లానింగ్ పరీక్షా ఫలితాలలో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించారని హార్వెస్ట్ విద్యా సంస్థల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఎన్‌టిఏ వారు విడుదల చేసిన బిఆర్క్ ఫలితాలలో ఆల్ ఇండియాలో 7వ ర్యాంకు సాధించడం అద్భుతమన్నారు. తమ విద్యార్థులు వివిధ కేటగిరిలలో డి. మణిదీప్ 49వ ర్యాంక్, సిహెచ్. మణిదీప్ 56వ ర్యాంక్, ఎల్. ప్రహ్లాద్ 166వ ర్యాంక్, కె. నవదీప్ 198వ ర్యాంక్, వి. కళ్యాణ్ రామ్ 219వ ర్యాంక్, ఇ. సాన్సియా 245వ ర్యాంక్,యు. హరదీప్ సాయి 316వ ర్యాంక్, వి. కళ్యాణ్ రామ్ 371వ ర్యాంక్, ఎన్. ఆధిత్య ప్రణవ్582, ఎస్ లోకేశ్వరి 626, బి.ప్రవల్లిక 706, టి. సౌమ్యశ్రీ 1593, జి. ఎమ్.ఎల్. నాగసాయి 2146, తదిరుల ర్యాంకులు అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించారని తెలిపారు. 100 లోపు ముగ్గురు, 1000 లోపు 12 మంది, 200 వేల లోపు 15 మంది, 3000 వేల లోపు 20 మంది విద్యార్థినీ, విద్యార్థులు ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థినీ, విద్యార్థులను కరస్పాండెంట్ వి. రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డిలు అభినందించారు.

# యువతీ యువకుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పినపాక ప్రభాతవార్త:

భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛగా జీవించే హక్కును సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్మాలను యువతీ యువకులు అందుకోవాలని ఏడూళ్ల బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ నాగుల్ మీరాఖాన్ తెలిపారు. మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామపంచాయతీ రావిగూడెం గ్రామానికి చెందిన పగడల శివాజీ 23 సంవత్సరాలు. జూలూరుపాడు మండలం నరసాపురం గ్రామానికి చెందిన ధరావత్ మనోజ్ఞ 20 సంవత్సరాలు ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకొని తమకు రక్షణ కల్పించాల్సిందిగా బయ్యారం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. స్పందించిన సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల్ మీరాఖాన్ శనివారం ఇరు కటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించి, కులాంతర వివాహాలతోనే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వారికి తెలిపారు. మేజర్‌లు అయినా యువతి యువకులు ప్రేమ పేరుతో ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దు అని, బాధ్యతగల పౌరులుగా ఉంటూ తల్లిదండ్రులను ఒప్పించి లేని పక్షంలో నేరుగా పోలీస్ స్టేషన్‌లో న్యాయం కోసం ఆశ్రయించాలని సూచించారు.

# దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తుంటే గ్రామాల్లో మా భూములను ఆక్రమించుకుంటున్నారు

## చనిపోతే జై జవాన్ అనడం కాదు

## మా భార్యా పిల్లల భూములకు రక్షణ కల్పించండి

## విలేకరుల సమావేశంలో భాధిత దేశ సైనికుడు దోమల ఉపేందర్

ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:




భార్యా, పిల్లలను వదిలి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా దేశ సరిహద్దులలో దేశ రక్షణ కోసం కాపలా కాస్తూ ఉద్యోగం చేస్తుంటే మా గ్రామాల లోని భార్యా, పిల్లలు, మా భూములకు రక్షణ లేకుండా పోయిందని, 16 సంవత్సరాలుగా పారా మిలటరీలో దేశ సరిహద్దు బోర్డర్‌లో ఉద్యోగం చేస్తున్న కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన సైనికుడు దోమల ఉపేందర్ ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులమునకు చెందిన వారిగా గత 60 సంవత్సరాలుగా ముచ్చర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 59లో వేరు వేరు చోట 17 ఎకరాల 15గుంటల భూమిని సాగు చేసుకుంటూ అనుభవదారులుగా నాటి నుండి నేటి వరకు దానిపైనే జీవనం కొనసాగిస్తున్నామన్నారు. మా కుటుంబ సభ్యుల వద్ద ఆ భూమిని కొనుగోలు చేసిన కాగితాలు, శిస్తు కట్టిన కాగితాలు, అన్ని ఉన్నాయన్నారు. ధరణి వచ్చిన తర్వాతనే కేవలం 2 ఎకరాల 15 కుంటలు భూమిని మాత్రమే పాస్ పుస్తకంలోకి ఎక్కించారన్నారు. సాగు చేసుకుంటూ అనుభవంతో ఉన్నప్పటికీ మిగతా భూమిపై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా లేదని, అగ్ర కులాల వారికి సహకారాన్ని అందిస్తుడటం జరుగుతుందన్నారు. జాస్తిపల్లి సర్వే నెంబర్ 306లో ఉన్న మా భూమిని తూము బాబు, తూము శేషు, తూము వెంకటేశ్వర్లు ,తూము వెంకట నర్సయ్య , తూము భాస్కర్‌లు అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మా భూమిలో వేసిన పత్తి పంటను గత సంవత్సరం 26న ధౌర్జన్యంగా ట్రాక్టర్‌తో పంటనుతొక్కి పాడు చేశారని వాపోయారు. ఈ విషయమై కామేపల్లి తహసీల్దార్‌కు , జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశానని, కానీ సర్వేనెంబర్ 59లో ఉన్న భూమిని 58 సర్వే నెంబర్‌లో ఉన్నట్లు తప్పుడు రిపోర్టుతో తహసీల్దార్ పై అధికారులకు నివేధికలు అందజేసి మాకు అన్యాయం చేశాడని ఆరోపించారు. సదరు సర్వేయర్ తహసీల్దార్‌లు అవినీతికి పాల్పడుతూ తప్పుడు రిపోర్టులు చూపి మాకు అన్యాయం చేస్తూ అగ్ర కులాల వారికి అండగా నిలిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా అధికారులు విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకున్నారు. దేశ సరిహద్దులలో మా భార్యా పిల్లలను, ఆస్థులను వదిలి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తుంటే మా ఆస్థులను అక్రమంగా ఆక్రమించు కోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. జవాన్ చనోతే జై జవాన్ అనడం కాదు .. బ్రతికున్నప్పుడే జవాన్ కుటుంబ సభ్యులకు మరియు ఆస్థులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో తండ్రి దోమల ఆనందరావు, తల్లి భాగ్యమ, అన్న దోమల రవి తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆలిండియా నెంబర్‌గా నిలిచిన న్యూవిజన్

ఖమ్మం విద్యావిభాగం, మే 27,ప్రభాతవార్త:



ఎన్‌టిఎ ప్రకటించిన బి.ఆర్క్ - 2023 ఫలితాలలో నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థి జి. నిరంజన్ రెడ్డి 300/300 నూరుశాతం మార్కులతో ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకుతో తెలంగాణ రాష్ట్రంలోనే ఇతర జిల్లా విద్యార్థులు సాధించని అద్భుత విజయమని న్యూవిజన్ విద్యా సంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను న్యూవిజన్ విద్యా సంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, అకడమిక్ డైరెక్టరన సీ.హెచ్. కార్తీక్, సీ.హెచ్. గోపిచంద్‌లు అభినందించారు.




## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 27:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఆసుపత్రి నందు నూతన గేట్ ఏర్పాటుతోపాటు గ్రీనరీ తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి రామశివరావు

మణుగూరు, ప్రభాతవార్త, మే 27:



మణుగూరు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి రామశివరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మండలంలోని రైతులు అందుబాటులో ఉన్న జీలుగు విత్తనాలు తీసుకోవాలని, ఒక్క జీలుగు బస్తా (30 కేజీలు) రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. జీలుగు విత్తనాలు తీసుకునే రైతులు తమ పట్టాపాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయానికి రావాలన్నారు. ఒక్క బస్తా ధర రూ.2,407లు ప్రభుత్వం రాయితీపై రూ.1,564లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మొండికుంటలో పోలీస్ ఔట్‌పోస్టుకు సన్నాహాలు

అశ్వాపురం,మే27,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంటలో పోలీస్ ఔట్‌పోస్టును ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వెంకటాపురం, తుమ్మల చెరువు, మల్లెలమడుగు, రామచంద్రాపురం, నెల్లిపాకబంజర, ఆనందాపురం, సీతారామపురం పంచాయతీలకు ఆయువుపట్టుగా వుండే మొండికుంటలో తరచూ దొంగతనాలు,అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అందులోభాగంగా శనివారం ఎస్సై సముద్రాల జితేందర్ ఔట్‌పోస్టుకు అనువైన స్థలాన్ని పరిశీలించి, త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.



# సీతమ్మసాగర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

-వచ్చే నెల 4న సీపీఐ ప్రజాగర్జన సభ

-పినపాక నుండి ప్రజాగర్జనకు భారీగా తరలి రావాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, రాష్ట్ర క్యావర్గ సభ్యులు అయోధ్య చారి




మణుగూరు, ప్రభాతవార్త, మే 27:

ఏజెన్సీలోని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, రాష్ట్ర క్యావర్గ సభ్యులు అయోధ్య చారి అన్నారు. శనివారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గం బూత్ కమిటీ, మండల కార్యదర్శి, కార్యవర్గ సభ్యుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సీపీఐ ప్రజాగర్జన సభ నిర్వహించనున్నట్లు ఈ సభకు పినపాక నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపు ఇచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకుని భారీ ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించాలని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలో సీపీఐ ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధి ప్రజలు మరిచిపోలేదన్నారు. పినపాక నియోజకవర్గంలో సీపీఐ బలమైన క్యాడర్ కలిగి ఉందన్నారు. వచ్చే నెల 4న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభకు ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, అనుబంధ సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని వారు కోరారు. తొలుత అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, దుర్గ్యాల సుధాకర్, అక్కి నర్సింహారావు, సర్వర్, కుటుంబరావు, అనంతనేని సురేష్, పేరాల శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, మనోహరచారి, రమేష్, కామరాజు, సతీష్, సీతమ్మ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రేగా కాంతారావు

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం గ్రామానికి చెందిన బింగి లక్ష్మీ,అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది,అదే గ్రామానికి చెందిన మలిపెద్ది సంధ్య జ్వరంతో మృతి చెందగా శనివారం ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు, వారి ఇండ్లకువెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి, మృతికిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వారికి ధైర్యం చెప్పి వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వస్తుంది.. వడ్లు కొనుగోలు చేయండి

### -కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన గండ్ర

మొగుళ్ళపల్లి, మే 27, ప్రభాతవార్త

వర్షకాలం సాగుకు సమాయత్తం కావాలని రాష్ట్ర రైతులకు సూచిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని మారుతున్న వాతావరణ పరిస్థితులలో మారుతూ వర్షం పడితే తమ పరిస్థితి ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని టిపిసిసి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో పిఏసిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి గండ్ర పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత వారం పది రోజుల నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాదని, తరుగుల పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్నారని అన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌కు తరలిన బీజేపీ నాయకులు

అశ్వాపురం,మే27,ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌కు మండల బీజేపీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్రనాయకులు అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నోటిపికేషన్‌ల పేరుతో నిరుద్యోగులను మోసం చేయడమేకాక టీఎస్‌పీఎస్‌సి ఎస్ఎస్‌సి పరీక్షా పేపర్ల లీకేజీతో నిరుద్యోగులను విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని సిటి ్టంగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని,నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కేటీఆర్‌ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరుగుతున్న నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరారు.నిరుద్యోగ మార్చ్‌కు వెళ్ళినవారిలో పార్టీ పినపాక నియోజకవర్గ ఇంచార్జ జాడి దేవేంద్ర వరప్రసాద్,నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి,మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,సురకంటి లింగారెడ్డి,కొల్లు లింగారెడ్డి,గోసుల రాములు,చిర్రా సరస్వతి,మెరుగు రవీందర్,తార ప్రసాద్,సోమ కృష్ణకుమారి,ఉమ్మా సుధాకర్‌రెడ్డి,కల్లూరి రామారావు,తెల్లం కృష్ణమూర్తి,లింగంపల్లి రమేష్,శివప్రసాద్ తదితరులున్నారు.

## ఉద్యమాకారుడి కుటుంబానికి నాగుర్ల అండగా

టేకుమట్ల, మే 27, ప్రభాతవార్త

మండలం వెంకట్రావుపల్లి (బి) గ్రామానికి చెందిన ఉద్యమకారుడు గుంటి తిరుపతి అనారోగ్యంతో మృతి చందాగా వారి యొక్క కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి అన్ని వేళలా ఆదుకుంటానని, భరోసా ఇచ్చి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారు వెంట చిట్యాల, ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్ మొగుళ్ళపల్లి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి ఇసిపేట సర్పంచ్ కొడారి సునీత రమేష్, మొగుళ్ళపల్లి ఎంపిటిసి పున్నం చందర్ చిట్యాల సోషల్ మీడియా ఇంచార్జీ కట్కూరి రాజేందర్, మండల నాయకులు నేపాలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పివైఎల్ రాష్ట్ర సభలను విజయవంతం చేయండి

టేకులపల్లి, ప్రభాతవార్త:

జూన్ 5,6 తేదీలలో ఖమ్మంలో జరిగే ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని పివైఎల్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్ పిలుపు నిచ్చారు. శనివారం టేకులపల్లిలో జరిగిన మండల కమిటీ సమావేశంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికాంలో ఉన్న మోడి ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఎన్నిక ప్రణాళికలో హామి ఇచ్చాయని ఈ హామీలను అమలు చేయకపోవడంతో నిరుద్యోగ యువతలో నిరాశ నిస్పృహాలు పెరిగిపోయాయని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వాల్సి న ప్రభుత్వాలు యువతను తప్పుదారి పట్టించేందుకు ఉద్రేకాలు, రెచ్చగొట్టే



చర్యలు, మత ఉన్మాద చర్యలతో తప్పుదోవ పట్టిస్తునాయని విమర్శించారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఉపాధి లేక నిరాశకు గురైన యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదోనయగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామిలు ఇచ్చిన ప్రభుత్వాలు మోసపూరిత చర్యల కారణంగానే యువతి యువకులు ఆత్మహ్యలకు పాల్పడుతున్నారని ఇందకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తిచేయాలని డిమాండ్ చేశారు. పివైఎల్ రెండవ మహాసభలకు రాష్ట్ర అద్యక్షులు పి.వరదయ్య, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రముఖ సినినటుడు, డైరెక్టర్ ఆర్ నారాయణ మూర్తి , సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని జిల్లాలోని యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పివైఎల్ మండల అద్యక్ష కార్యదర్శులు తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ్, బానోత్ క్రాంతి, భూక్య శివ, పి. శ్రీరామ్, భద్రు, కిషన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల చెంతకు కార్పోరేట్ వైద్యం అందడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే డయాలసిస్ కేంద్రాలను రాష్ట్ర వైద్య చరిత్రలోనే ప్రారంభించడం విశేషమన్నారు. ఇక్కడ డయాలసిస్ లేకపోవడంతో పేదలు, పల్లె జనాలు ఇబ్బందులు పడుతూ దూ ప్రాంతాలకు వెళ్లి ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చేదన్నారు. ఇక్కడి ఆస్పత్రిలోనే డయాలసిస్ సెంటర్ రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్, డీఎంవో డాక్టర్ హర్షవర్ధన్, డిప్యూటీ డిఎంవో డాక్టర్ బన్సిలాల్, ప్రత్యేక వైద్య నిపుణులు శ్రీకాంత్, మురళీధర్‌రెడ్డి, వెన్నకన్న, తేజ, సాయిచరిష్మా, మాధురి, సింధు, విజయ, విజయశ్రీ, రమ్య, హర్షియ, సుధారాణి, లాస్య, డయాలసిస్ ఇన్‌చార్జి లెనిన్, సూపర్‌వైజర్ జగదీష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాల పరామర్శ



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ప్రెగళ్లపాడు గ్రామ పంచాయతీలో ఇటీవల బానోత్ మంగ్యా,మాడే కృష్ణయ్యలు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు లక్కినేని శ్యాంబాబు, బానోత్ రామానాయక్, భూక్య పాపానాయక్, జాటోత్ నరేష్‌నాయక్, శ్యాం, సుధీర్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



టేకులపల్లి, ప్రభాతవార్త:

సీడ్స్ దుకాణాదారులు రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ వాసవి రాణి, సీఐ ఇంద్రసేనరెడ్డిలు హెచ్చరించారు. శనివారం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ పంచాయతీలో గల రైతు వేధికలో వ్యవసాయ,పోలీసు శాఖ ఆధ్వరనయంలో డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను మోసం చేసూనత నకిలీ వితనతనాలు, పురుగు మందులు విక్రయించిన వారిపై పీడీ యాక్డు కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. షాప్‌యొక్క పేరు డోర్ నెంబర్, సీడ్‌లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరలపట్టిక రైతులకు కనిపించాలని సూచించారు. డీలర్లకు విత్తనాల పర్మిషన్ ఉన్న కంపెనీల నుండి మాత్రమే తెచ్చుకోవాలి, బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. నిషేధిత వితతనాలైన బీటి 3 విత్తనాలు ఎవరైనా అమ్మితే పోలీస్, వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో యంఏవో అన్నపూర్ణ, ఎస్సై రమణారెడ్డి, ఏఈవో శ్రావణి, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు గంట సేపు విద్యుత్‌కు అంతరాయం

**హాలియా, ప్రభాతవార్త. మే 27:** 33-11 కెవీ హాలియయా సబ్ స్టేషన్ పరిధిలోని హాలియా టౌన్-1,2 ఫీడర్‌లో ప్రతి రోజు సాయంత్ర 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని హాలియా ఏఈ బాలునాయక్ శనివారం తెలిపారు. ఫేష్ అప్ కాల్ కొరకు విద్యుత్ సప్లై నిలిపి వేయబడుతుందని ,పట్టణంలోని ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహాకరించాలని కోరారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వక పోతే పోరు తప్పదు

టేకులపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో 11 లక్షల 50వేల ఎకరాలకు పట్టాలిస్తామని ప్రకటించి ఇప్పుడు నాలు లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తామనడం సరికాదని పోడు భూములకు పట్టాలు ఇవ్వక పోతే పోరు తప్పదని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు శనివారం అన్నారు. సర్వేల పేరుతో అందరిని ధరఖాస్తు చేసుకొమని చెప్పి ఇప్పుటు ఆ పట్టాలలో ఉద్యోగస్తులు ఉన్నారని, భూమి ఉన్న వారు ఉన్నారని వివిధ కారణాలతో దరఖాస్తులను తొలగించి సర్వేలు కూడా పూర్తి స్థాయిలో నిర్వర్తించకుండా ఇప్పుడు నాలుగు లక్షలకే పట్టాలు ఇస్తామంటే ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు.తక్షణమే పోటు భూముల పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పోడు రైతుకు పోడు పట్టాలు ఇవ్వాలని లేని యేడల సీపీఐ ఎంఎల్ ఆధ్వరనయంలో దశలవారి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

## సిఎం సహాయనిధి పథకంతో పేదలకు కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే బొల్లం

చిలుకూరు, మే 27 ప్రభాతవార్త ;

ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండలకేంధ్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మీ, షాధీముభారక్, సిఎంసహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 73 మంది లబ్ధిధారులకు 73 లక్షల 8వేల 465 రూపాయల విలువ గల చెక్కులతో పాటు సిఎం సహాయనిధి పథకం ద్వారా14 మందికి 73లక్షల8వేల 465 రూపాయలను అందించడం జరిందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు పేద ప్రజలకు వరంగా మారిందని ఆయన తెలిపారు. ఈ పథకాలతోరాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంభాలలో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌కె దక్కుతందన్నారు. ముఖ్యమంత్రి పాలన దేశానికే ఆదర్శం అని సంక్షేమ పథకాల పితామహుడు కేసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడివో ఈదయ్య, కొండా సైదయ్య, పశుగణాబివృద్ధి కస్తూరి నర్సయ్య, జడ్పీకోఆప్షన్ జానీమియా, సొసైటీ ఛైర్మన్‌అల్సకాని జనార్ధన్, బాషం సైదులు, రైతు సమన్వయ సమిలి అద్యక్షులు దొడ్డా సురేష్, నలబోలు శ్రీనివాసరెడ్డి, దీరావత్ సైదులు, నాగయ్య, తేజావత్ శంఖర్, పాషా, నెల్లూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నెహ్రు వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్ ఆధ్వర య్యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గరిణె అరుణకుమారి ప్రసాద్‌ల మనుమరాలు లక్ష్మిద్యుతిహాసిని పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద మజ్జిగ పంపిణీ చేసి రాజీవ్‌నగర్‌లోని అంగన్‌వాడీ పాఠశాలలో నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించారు. విద్యార్ధులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కందిబండ వాసంతి,వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, వాసవిక్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జెల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్, మా జీ అధ్యక్షులు ఊట్కూరి నటరాజ్, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ, ఆశవర్కర్ సీత, ఏఎన్ఎం పుషా ్పవతి తదితరు లు పాల్గొన్నారు.

## వేజ్‌బోర్డు చర్చల్లో కాంటాక్టు కార్మికులకు మొండి చెయ్యి




ఇల్లెందు, ప్రభాతవార్త :

దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందంలో ఈసారైనా న్యాయం జరుగుతుందని ఆశించిన కాంటాక్టు కార్మికులకు వేజ్‌బోర్డు సంఘాల ద్వంద వైఖరి మూలంగా అన్యాయమే జరిగిందని సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలి అన్నారు. శనివారం జేకే ఓసీలోని డిబ్లాక్ వేబ్రిడ్జి వద్ద, బెల్టు క్లీనింగ్, లోడింగ్, అన్లోడింద్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. హైపర్ కమిటీ వేతనాలు అమలు చేయబడుతున్నాయని పచ్చి అవాస్తవాలను చర్యల్లో మాట్లాడి కాంటాక్టు కార్మికులకు అన్యాయం చేశారని విమర్శించారు. 2013 నుంచి రావాల్సిన హైపర్ కమిటీ వేతనాలు నేటికి అమలు చేయకుండా కాంటాక్టు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలు ఈసారైనా వేతన ఒప్పందాన్ని వర్తింప చేయాలని ఐఎఫ్‌టీయూ అనేక దఫాలుగా ఆందోళన నిర్వహించినప్పటికీ వేజ్‌బోర్డు సంఘాలు పెడచెవిన పెట్టాయని విమర్శించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, దుర్గారావు, వీరస్వామి, సతీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## 30న నాయుడుపాలెంలో ఉచిత వైద్య శిబిరం

**హాలియా:** అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో పబ్బతి అంజనేయస్వామి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 30వ తేదీన నల్లగొండలోని రివర్స్, మిర్యాలగూడలోని నిమ్ హాస్పటల్ డైరెక్టర్ నులక రవీందర్‌రెడ్డి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహాకులు కందుల నారాయణరెడ్డి, కందుల రాజేందర్‌రెడ్డి, సర్దార్‌నాయక్‌లు శనివారం ఒక ప్రటకలనో తెలిపారు.

## నేరేడుచర్ల ఆర్ఐగా నర్సయ్య

*నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండల రెవిన్యూ అధికారిగా సిహెచ్.నర్సయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ప్రవీణ్‌కుమార్ హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ కాగా ఆర్డీవో ఆఫీస్‌లో పనిచేస్తున్న నర స్య య్య నేరేడుచర్లకు బదిలీకాగా పదవీ బాధ్ యతలు చేపట్టారు.

## కొత్తగూడెం సభకు భారీ తరలిరండి

*చండూరు,27మే,ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో సిపిఐ ఆధ్వర్యంలో లక్షమందితో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులకు సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గం సమావేశానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ,పెట్టుబడిదారులకు కొమ్ముకాసూనత దేశ సంబదను కొల్లగొడుతుందని అన్నారు. బిజెపి ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం,నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, దళితబంధు ఒకే దఫాలో లక్షరుణమాఫీ వాగ్దానాలను అముల చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లక్షమందితో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ,అజీజ్ పాషా, తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, సిహెచ్ ఉశయ్య, గంటా రమేష్,తదిరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంతోనే సంతోష్ హత్య: డిఎస్పీ

*దేవరకొండ,27మే,ప్రభాతవార్త:*

గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలో సంతోష్ అనే యువకుడిని హత్యచేసిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు డిఎస్పీ మేకా నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన ఆవుల గాయత్రి (16) నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం దుగ్గినెల్లి గ్రామానికి చెందిన సంతోష్ (18) కు నల్లగొండలో చదువుతున్న క్రమంలో ఇద్దరిమధ్య పరిచయం ఏర్పడి ,పరిచయం కాస్తా ప్రేమకు దారితీసింది.ఈ విషయం అమ్మాయి గాయత్రి తల్లిదండ్రులకు తెలియడంతో గత 3 నెలల క్రితం వేధిస్తున్నాడని షీటీంలో కేసు పెట్టి అబ్బాయి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి మరో సారి ఇలా చేయవద్దని హెచ్చరించారు.ఐనప్పటికీ సంతోష్, గాయత్రి వినిపించు కోకుండా ఎప్పటిలాగే ఫోన్‌లో మాట్లాడు కుంటున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ నెల 25వ తేది గురువారం సంతోష్ గుర్రంపోడు మండలం కొప్పోల గ్రామంలో అమ్మాయి గాయత్రి ఇంటికి రావడం జరిగిందని, గాయత్రి తండ్రి ఆవుల మల్లయ్య పనికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇద్దరు ఇంట్లో ఉండటం చూసి తండ్రి మల్లయ్య కోపోద్రిక్తుడై తన తల్లి ఆవుల మల్లమ్మ , దగ్గరి బంధువు ఆవుల నగేష్‌ను పిలిపించుకుని క్షణికావేశంలో సంతోష్‌పై రోకలిబండతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సంతోష్ స్పృహతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ హత్యకేసును పోలీసులు ఛేదించి నిందుతులు ఆవుల మల్ల య్య, ఆవుల నగేష్, ఆవుల రాములమ్మ ముగ్గురిని శుక్రవారం సాయంత్రం అరెస్టుచేసి శనివారం నల్లగొండ కోర్టుకు రిమాండ్ చేస్తున్నట్లు డిఎస్పీ నాగేశ్వర్‌రావు వెల్లడించారు. ఈ విలేకరులు సమావేశంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ శివప్రసాద్ ఉన్నారు. క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

## కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా

*తిప్పరారం,27మే,ప్రభాతవార్త:*

నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు , నాయకులకు అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం కంపసాగర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంద్రాల లింగయ్య,భవానిల కుమారుడైన మహేష్, మల్లేశ్వరి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, వేణుగౌడ్, కొండ బాస్కర్,శీను, సైదులు ,తదితరులు ఉన్నారు.

## సూపర్ మార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే హరిప్రియ



*కామేపల్లి, మే 27 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పొన్నెకల్లు క్రాస్‌రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ మార్ట్‌ను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌లు ప్రారంభించారు.ఇస్లావత్ శేఖర్ ఆహ్వానం మేరకు కార్యక్రమంకు హజరై మార్ట్‌ను ప్రారంభించారు.ఈ మార్ట్ పొన్నెకల్లు, బర్లగూడెం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దోర్నకల్ వర్తక సంఘం అధ్యక్షులు కాలా మహేంద్రకుమార్ జైన్, కాలా సురేంద్రకుమార్ జైన్,శేఖర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, సర్పంచ్‌లు మూడ్ రాధా శ్రీను, నాగండ్ల లక్ష్మణ్ చౌదరి,ప్రొఫెసర్ ఆనంద్ పవర్, ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వీరునాయక్, ఇస్లావత్ కేసియా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంజయ్‌ని కలిసిన బీజేపీ నాయకులు



*కామేపల్లి, మే 27 ప్రభాతవార్త :*

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని కామేపల్లి బీజేపీ నాయకులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఖమ్మం నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన సంజయ్‌ని మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు, రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, భాగం రంగారావు, జిల్లా నాయకులు జాలే శ్రీనుయాదవ్, వేములు వెంకటనారాయణ, రాయల రమణయ్య, పేరసాని సందీప్, పోటూరి రామచంద్రయ్య,కొమ్మినేని భద్రయ్య, జరపల కృష్ణ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు.రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇప్పటి నుండే సైనికులా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు ఎన్‌టిఆర్ శతజయంతిని జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త*

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, ఆ ం ధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు శతజయంతిని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంజమూరి వెంకటయ్య, పాల్వాయి రమేష్, పొనుగోటి జంగారావులు శనివారం కోరారు. స్థానిక ప్రధాన కూడలివద్ద నిర్వహించే శతజయంతి కార్య క్రమానికి పట్టణ, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులుహాజరుకావాలని రాజమహేంద్రవ రంలో నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

*నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త*

బిజెపి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి,బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం నేరేడుచర్లలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమ ంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తొమ్మిది సంవత ్సరాల పాలనలో సాధిం చిన విజయాలు, పథకాలను దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అత్యున్నత స్థానానికి చేసిన కృషిని తెలంగాణలో గడప గడపకు తెలియజేసి అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. జూన్ 1 నుండి జూన్ 30వరకు మండలంలో చేపట్టవలసిన కార్య క్రమాలను వివరించారు.




## నేడు ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

### హాజరు కానున్న మాజీ మంత్రి తుమ్మల

*దమ్మపేట వెజిన్సీ,మే 27, ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం, మొద్దులగూడెం, నాయుడుపేట గ్రామాల రింగ్ సెంటర్‌లో నేడు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు పిలుపునిచ్చారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన పొంగులేటి



*దమ్మపేట, మే 27 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం బహుమతులు ప్రధానం చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో 56టీమ్‌లు పాల్గొనగా శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి పొంగులేటి హాజరయ్యారు. ఈ క్రమంలో ప్రధమ బహుమతి సాధించిన పట్వారిగూడెం జట్టుకు రూ.10వేలు, ద్వితీయ బహుమతి సాధించిన పార్కెలగండి జట్టుకు రూ.8వేలు, తృతీయ బహుమతి సాధించిన దిబ్బగూడెం జట్టుకు రూ.6వేలు, చతుర్ధ బహుమతి సాధించిన లింగాలపల్లి జట్టుకు రూ.4వేల చొప్పున బహుమతులు పొంగులేటి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. యువకులు క్రీడల పట్ల మంచి నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, తాళ్ళూరి బ్రహ్మయ్య, జారె ఆదినారాయణ, కోటగిరి సత్యంబాబు, నాయుడు శ్రీను, చామర్తి గోపీశాస్త్రి, జూపల్లి ప్రమోద్, ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, రాధయ్య, సాయిల నర్సి, మల్లేశ్వరరావు, జానకీరామ్, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు

### అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

### 20రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు

*అశ్వారావుపేట రూరల్, మే 27 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 22వ తేదీ వరకూ నిర్వహించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఈ నేపధ్యంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మండల అధికారులకు దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి చేయాల్సిన కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2న అమరవీరులకు నివాళులు, 3న రైతు దినోత్సవం, 4న సురక్షా దినోత్సవం, 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం, 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం, 16న పట్టణ ప్రగతి దినోత్సవం, 17న తెలంగాణ గిరిజనోత్సవం, 18న మంచినీళ్ల పండుగ, 19న హరితోత్సవం, 20న విద్యాదినోత్సవం, 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణ ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీసేవలు

*మేళ్ళచెరువు మే 27 ప్రభాతవార్త*

క శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవలు, విష్ణుసహస్ర నామపారాయణములు, అభిషేకములు, కుంకు మార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు వైభవంగా జరిగాయి.

# సాదాసీదాగా సాగిన సమీక్షా సమావేశం

### -కల్తీ మద్యం విక్రయాలపై ఆసక్తికరమైన చర్చ -మా దృష్టికి రాలేదన్న ఎక్సైజ్ అధికారిణి -సంవత్సరాలు దాటుతున్నా పరిష్కారం కాని నీటి సమస్య -సర్పంచ్‌ల ఆగ్రహం -అందుబాటులో సబ్సిడి విత్తనాలు : మండల వ్యవసాయ శాఖ

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 27*

మండలంలోని వివిధ ప్రాంతాలలో కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని వాటిని నియంత్రించటంలో ఆబ్కారి శాఖ ఏం చేస్తుందని పలువురు సర్పంచ్‌లు ఆబ్కారి ఎస్ఐ దారా వసంతను నిలదీయగా తన దృష్టికి అలాంటిదేమీ రాలేదని మీరు వివరాలు చెప్తే మేము నియం త్రిస్తామని సమాదానం ఇవ్వడం విస్మయం కలిగిస్తుంది. మండల పరిషత్



కార్యాలయంలో ఎంపిపి మాలోతు శకుంతల అధ్యక్షతన శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన సమస్యలపై దృష్టిసారించకుండా ప్రజాప్రతినిదులు కల్తీ మద్యం విక్రయాలపై సంబందిత ఎక్సైజ్‌శాఖను అడగ్గా మాకేమీ తెలియదని సమాదానం వెనుక ఆబ్కారి శాఖ పనితీరు అర్దమౌతుంది. తొడిదలగూడెం సర్పంచ్ భూక్యా కుమార్, ఉసిరికాయల సర్పంచ్ బన్సీలాల్ జోక్యం చేసుకుని గుడుంబా విక్రయాలు ఇటీవల అదికం అయ్యాయని ఇల్లందు ప్రాంతం నుండి మన మండలంలోకి గుడుంబాను విక్రయిస్తున్నారని సర్పంచ్‌లు తెలపగా సంబందిత వారిపై ఇల్లందు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని



ఎస్ఐ తెలిపారు. గుడుంబా నియంత్రణ చర్యలలో భాగంగా ఇటీవల పలువురిపై కేసులు నమోదు చేసామని 30మందికి పైగా బైండోవర్ కేసులు పెట్టామని చెప్పారు. కాగా విద్యుత్‌శాఖకు సంబందించి ఎఇ విజయ్ వివరాలు తెలుపుతుండగా పలువురు సర్పంచ్‌లు కొన్ని నెలలు దాటుతున్నా విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలేదని తెలిపారు. ఎంపిడివో చంద్రశేఖర్ జోక్యం చేసుకుని వైకుంఠధామాలకు సంబందించి 7 పంచాయతీలకు డిడిలు కట్టామని ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఉసిరికాయలపల్లి సర్పంచ్ బన్సీలాల్ జోక్యం చేసుకుని విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఇటీవల మాదారంలో విద్యుత్ శాఖకు గురై గేదెలు మృతి చెందాయని తెలిపారు. తొడితలగూడెం సర్పంచ్ బన్సీలాల్ మాట్లాడుతూ పంచాయతీలో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని ఆరోపించారు. కాగా మండల వ్యవసాయశాఖకు సంబందించి ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ యాసంగి పంట కాలానికి సంబందించి మండలంలో 11450మంది రైతులకు 15 కోట్ల 66లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసామన్నారు రైతుబీమా పథకం కింద గడిచిన 3 నెలల కాలంలో 5గురు మృతి చెందగా నామిని ఖాతాలో రూ. 5లక్షలు జమచేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకూడదని వాటి వల్ల కలిగే అనర్దాలను ప్రజలకు వివరించాలని కోరారు.



ప్రధానంగా ప్లాస్టిక్‌ను కాల్చటం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉన్న క్రమంలో త్వరలో భూమిలో కలసిపోయే పేపర్ వంటి వస్తువులను వినియోగంలోకి తేవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 2 నుండి నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ప్రతి పంచాయతీలో నిర్వహించుకునేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలసి నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. ప్రతి పంచాయతీలో నిర్దేశించిన ప్రతిపాదనలకు అనుగుణంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, జిపి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు అందజేత



*వైరా, మే27,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో శనివారం వివాహ వార్షికోత్సవం జరుపుకున్న గజ్జల కృష్ణమూర్తి, మనీ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వైష్ణవి ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు రాజేష్ కిరాణం షాపు పాత బస్టాండ్ నందు రోహిణికార్తె సందర్భంగా ప్రజలకు ఉచితంగా మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా శనివారం సుమారు 200 మందికి మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ చింతోజు నాగేశ్వరరావు, రీజినల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, గజ్జల కృష్ణమూర్తి, చింతలపూడి వెంకటేశ్వరరావు, సూతకాని శ్రీకాంత్, రాయల కృష్ణారావు, గజ్జల నర్సింహారావు, భాస్కర్‌రావు, శ్రీనివాసరావు, గూడూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 29న రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

*కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు, సీఈవో గాదె నాగయ్యలు శనివారం తెలిపారు.ఈ నెల 29న ఉదయం 10:30 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా కామేపల్లి రైతు వేదికలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాలకవర్గ సభ్యులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించిన్నట్లు వారు వెల్లడించారు.

## పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట పంటల విత్తనాలు

*కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో పచ్చిరొట్ట పంటల విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని ఏవో బి.తారాదేవి శనివారం తెలిపారు.ప్రాథమిక సహకార సంఘం కామేపల్లిలో జిలుగులు 150క్వింటాళ్ళు, జనుములు 26.80,ప్రాథమిక సహకార సంఘం కొండాయిగూడెం ద్వారా జీలుగులు 50 క్వింటాలు, జనుములు 20.10క్వింటాళ్ళు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని తెలిపారు.జిలుగులు 30కిలోల బస్తా ధర 65శాతం సబ్సిడీ పోను రూ.842.70లు, జనుములు 40కిలోల బస్తా ధర రూ. 1224.80లు చొప్పున పంపిణీకి సిద్దంగా ఉన్నాయన్నారు.సోమవారం కామేపల్లి రైతు వేదికలో విత్తనాలను ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు తమ పొలాల్లో వాడుకోవాలని ఆమె రైతులను కోరారు.

## వానాకాలం రైతుబంధుకు అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలి

*కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:*



వానాకాలం రైతుబంధు పథకం కోసం అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి. తారాదేవి శనివారం కోరారు.ఈ సీజన్‌లో కొత్తగా ఇప్పటివరకు 157మందికి పాస్‌బుక్స్ వచ్చియాని తెలిపారు.వారు రైతుబంధు పథకం కొరకు వెంటనే పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను రైతుబంధు ధరఖాస్తుకు జత చేసి మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి ధరఖాస్తు చేసుకున్నట్లయితే వారు వెంటనే ఆన్‌లైన్‌లో పొందుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు.రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




## సబ్సిడిపై పచ్చిరొట్టె విత్తనాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, మే 27*

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ శాఖ సబ్సిడిపై పచ్చిరొట్టె విత్తనాలు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. కారేపల్లి వ్యవసాయ శాఖ సహకార పరపతి సంఘం ఆద్వర్యంలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. 40 కెజిల జనములు బ్యాగు రూ. 1225లు, 30 కేజీల జీలుగులు రూ. 843లకు లభిస్తాయన్నారు. పచ్చిరొట్ట ఎరువులను పూతదశలో భూమిలో కలియదున్నటం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. మొక్కలకు పంటలకు కావాల్సిన సూక్ష్మ పోషకాలు అధికం అవుతాయన్నారు. పచ్చిరొట్ట ఎరువులను వాడిన భూముల్లో నత్రజని ఎరువులను ఒక బ్యాగు తగ్గించి వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బానోతు మదన్‌లాల్



*వైరా, మే27,ప్రభాతవార్త:*

వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన మేదరమెట్ల ప్రదీప్ ఖమ్మం నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ అక్కడ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల రాము, హనుమకొండ రమేష్, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, నల్లమోతు లక్ష్మీనారాయణ, సాదం సాయి, బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాము స్వచ్ఛంద సంస్థ భారీ మజ్జిగ పంపిణీ




*వైరా, మే27,ప్రభాతవార్త:*

వైరాలోని పాత బస్టాండ్ సెంటర్‌లో గత 50 రోజులుగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ధాతల సహకారంతో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుంది. శనివారం ధాతల సహకారంతో వైరా కొత్త బస్టాండ్‌లో రోహిణికార్తె ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రయాణీకులకు ఎండ నుంచి ఉపశమనం కలిగించే విధంగా భారీ స్థాయిలో 500 లీటర్‌ల మజ్జిగని పంపిణీ చేయడం జరిగింది.

# జిల్లా స్థాయిలో గూడూరులో " హరిత నిధి "

### -లక్ష మొక్కలు పెంచేందుకు అటవీశాఖ ప్రణాళిక -వచ్చే ఏడాది నుండి ప్రభుత్వశాఖలకు మొక్కలు పంపిణీ





***సత్తుపల్లి, మే 27,ప్రభాతవార్త:***

రాష్ట్రంలో అడవులు నానాటికి అంతరించి పోవడంతో సకాలంలో రావాల్సిన వర్షాలు

రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. తరిగిపోతున్న అడవుల ప్రభావం మూలంగా పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లడంతో వ్యవసాయ పంటలు పండక రైతులు అవస్థలు పడుతున్నారు. తద్వారా మనుషులకు, పశుపక్షాదులకు భవిష్యత్‌లో వాతావరణ కాలుష్యంకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వృక్షశాస్త్రవేత్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంతరించి పోతున్న అడవుల స్థానే హరితహారం పేరుతో పెద్ద ఎత్తున మొక్కలు వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించాలని కృతనిశ్చయంతో ఉంది. దీనిలో భాగంగా ప్రభుత్వం ప్రతి జిల్లాకు హరిత నిధి అనే నామకరణంతో నర్సరీని ఏర్పాటు చేసి ఇందులో అటవీ మరియు ఇతర రకాల మొక్కలు అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచాలని నిశ్చయించింది. ఖమ్మం జిల్లాలో స త్తుపల్లి ఫారెస్టు డివిజన్ పరిధిలోని కల్లూరు మండలం గూడూరు గ్రామంలో 5 హెక్టారుల భూమిలో జి ల్లా స్థాయిలో హరిత నిధి నర్సరీని ఖమ్మం, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్ ఆదేశానుసారం సత్తుపల్లి ఫారెస్టు డివిజన్ అధికారి వి మంజుల ఆధ్వర్యంలో తల్లాడ రేంజర్ కె. అరవింద్ మరియు సిబ్బంది నర్సరీని ఏర్పాటు చేసి వివిధ రకాల మమొక్కలను పెంచుతున్నారు. జిల్లా స్థాయిలో ముందుగా ప్రభుత్వ శాఖలకు మొక్కలు సరఫరా చేయడానికి అటవీశాఖ మొక్కలు పెంచుతుంది.

ఐదు హెక్టారులలో లక్ష మొక్కలు పెంపకం :

సత్తుపల్లి ఫారెస్టు డివిజన్‌లోని గూడూరు గ్రామంలో ఐదు హెక్టారుల భూమిలో లక్ష మొక్కలు పెంచేందుకు తల్లాడ రేంజర్ ఆధ్వర్యంలో సిబ్బంది అట్టి ప్రదేశాన్ని మొద్దులు మరియు చిన్న చిన్న తుప్పలను తీసి భూమిని సదును చేసి లోనకి ఏ విధమైన పశువులు రాకుండా పెన్సింగ్‌తో బందోబస్తు చేశారు. అదే విధంగా ఈ భూమిలో లెవలింగ్ ,పైప్ లైన్ , బోర్ వెల్, మొటారు, నారు పెంచే బెడ్స్, వర్మికంపోస్టు బెడ్స్ ( 6 వానపాములు)సీడ్ ట్రీట్‌మెంట్ సంపు (విత్తనాలు నానబెట్టేది), సీడ్ డ్రైవింగ్ ఫ్లాట్‌ఫామ్, నర్సరీలోకి వెళ్లేందుకు దారులు , పెరిగిన మొక్కలు ఎండ తగలకుండా కూలింగ్ ఉండటానికి లేతౌస్‌లను తదితర పనులు ఈ ప్రదేశంలో పూర్తి చేశారు. ఈ నర్సరీలో అటవీ మొక్కలైన నేరేడు, జిట్రేగు, టేకు, చింత, ముష్టి, వెలగ, ఉసిరి, ఏగేసి, గానుగ మొక్కలు, సింధూర తదితర అటవీ మొక్కలు పెంచుతున్నారు. ఈ అటవీ మొక్కలతో పాటు వివిధ పండ్ల మొక్కలు మొత్తం లక్ష మొక్కలు పెంచి 2024 సంవత్సరం వర్షాకాలం సీజన్‌లో ముందుగా వివిధ ప్రభుత్వ శాఖలకు సరఫరా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని రేంజర్ అరవింద్ ప్రభాతవార్తకు తెలిపారు. నర్సరీలో లక్ష మొక్కలు పెంచడానికి ప్రభుత్వం రూ. 25 లక్షలు వెచ్చించనుందని రేంజర్ అరవింద్ తెలిపారు.

# పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే సండ్ర



***సత్తుపల్లి, మే 27,ప్రభాతవార్త:***

సమాజంలో నిరుపేదలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయిలో 145 మంది లబ్దిదారులకు 73 లక్షల విలువైన సీఎం సహానిధి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే సండ్రవెంకట వీరయ్య శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు కారణాల చేత అనారోగ్యానికి గురైన పేదవారు కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకొని వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో నాలుగేళ్ల కాలంలో సీఎం సహాయ నిధి కింద 4 వేల 612 మంది లబ్దిదారులకు రూ. 25 కోట్ల 66 లక్షలు పేదలకు అందించడం జరిగిందని

తెలిపారు. ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి అనే పథకాన్ని సీఎం కేసీఆర్ మానవతా దృక్పదంతో పేద వర్గాల వారికి వైద్య సహాయంగా కొంత చేయూతనందించే విధంగా ఉందని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీయుతంగా అన్ని వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ పథకాలను తీసుకొచ్చి పేదరిక నిర్మూలణ కోసం కృషి చేస్తున్న దేశంలో ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. జూన్ 2 తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సం డ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జెడ్పిటికి కె రామారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎ స్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు,టిఆర్ఎస్ మండల యూత్ అద్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, జిసిసిబి డైరెక్టర్‌లు చల్లగుళ్ల కృష్ణయ్య, మోదుగు పుల్లారావు, సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి, నియోజకవర్గ ఐదు మండలాల ఎంపీపీలు, జెడ్పిటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేక



***తల్లాడ, మే 27, ప్రభాతవార్త***

మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో జట్పిటిసి దిరిశాల ప్రమీల, సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. బస్వాపురం నుండి కల్లూరు మండలం పెద్దకోర ఎకొండి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేశారని, గుర్తుచేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆదూరి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ దిరిశాల దాసూరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

***మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త***

జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమ స్య లను తక్ష ణమే పరిష్క రించాలని సిఐటియు జిల్లా అద్యక్షుడు ఆకుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిబ్బందితో కలసి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటిగార్డ్స్, పెషెంట్‌కేర్ సిబ్బందికి కనీస వేతనంగా ప్రభుత్వం పి.ఎఫ్, ఈఎస్ఐ పొను రూ. 12096 ఇవ్వాల్సి ఉండగా రూ.11వేత వేతనాన్ని మాత్రమే చెల్లిస్తుందని ప్రభుత్వం నిర్దేశించిన వేతనాన్ని ఇవ్వాలని కోరారు. పి.ఎఫ్, ఈఎస్ఐ కి చెల్లించాల్సినంత చెల్లించకుండా తక్కువ చెల్లిస్తున్నారని వీటిని తక్షణం పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బందికి కనీస వేతనంగా రూ.26వేలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవీందర్, శేఖర్, మనోజ్, వసంత, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## కల్తీలను నిర్మూలించండి...

### అధికారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలు...



***కల్లూరు, మే 27, ప్రభాతవార్త***

రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ విత్తనదారులను వారిపై క్రిమినల్ కేసులు పెట్టి లైసెన్సులు రద్దు చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధికారులకు సూచించారు. శనివారం కల్లూరు రైతు వేదికలో సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు అష్టకష్టాలకోర్చి రైతులకు సబ్సిడిపై విత్తనాలను అందిస్తుందన్నారు. ధాన్యం సేకరణలో సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం ప్రధమ స్థానంలో ఉందని, ఇక నుంచి రాబోయే రోజుల్లో ఒక నెల ముందు వ్యవసాయ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను కోరారు. జూన్ 2 నుంచి చివరి వరకు ఆధునిక వ్యవసాయంలో కల్తీ మాట రావద్దని వివరించారు. ప్రజలతో మమేకమైన ప్రజలలో ఉండి అభివృద్ధిని వివరించాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఏఓ రూప, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయచైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు, పోచవరం సొసైటి చైర్మన్ నర్వనేని అంజయ్య, ఏఈఓ దీపిక, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీ తీర్థయాత్రకు బయల్దేరిన పుల్లయ్య బంజర్ గ్రామస్థులు



***కల్లూరు, మే 27, ప్రభాతవార్త***

కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన 20 మంది భక్తులు శనివారం కాశీ తీర్థ యాత్రకు బయల్దేరి వెళ్ళారు. శనివారం సాయంత్రం కల్లూరు నుండి ఖమ్మం బయల్దేరి వెళ్ళి అక్కడ నుండి సికింద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి ట్రైన్ల ద్వారా 9 రోజుల పాటు వీరు యాత్రను కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో కాకిత రామారావు, కిష్టంశెట్టి సుబ్బారావు, కె.బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు. వీరు పూరి, వారణాసి, రామజన్మ భూమి తదితర పది ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు.

## సమన్వయంతో విధులు నిర్వహించాలి

***మరిపెడ, మే27, ప్రభాతవార్త***

మున్సిపాలిటి అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మరిపెడ అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఇక్కడ ఎస్సి కమ్యూనిటి హాలులో చైర్‌పర్సన్ సిందూరకుమారి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటి పన్నులు, వృత్తిపన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు బకాయిలు లేకుండా చూడాలన్నారు. మున్సిపాలిటికి ఆదాయం సమకూర్చినప్పుడే అభివృద్ధి సాద్యమన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. నూతన గృహాలకు తప్పనిసరిగా మున్సిపాలిటి అనుమతి పొందాలని లేనియెడల అట్టి గృహాలను తొలగించడం జరుగుతుందన్నారు.

# మద్దులపల్లి మోడల్ కాలనీ ఇండ్ల స్థలాలు అక్రమణ

-ప్రభుత్వ ఇండ్ల స్థలాలను కలుపుకుంటున్న రియల్‌టర్లు- అక్రమాలను వెలికి తీయాలంటున్న మద్దులపల్లి సీపీఐ

## ప్రభుత్వ ఇండ్ల స్థలాలను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని

ఖమ్మం (రూరల్), మే 27, ప్రభాతవార్త : అతివేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న మద్దులపల్లి గ్రామంలో 1997 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం మద్దులపల్లి, తెల్దారుపల్లి గ్రామాలలో ఉన్న నిరుపేదలను గుర్తించి సుమారుగా 370 మంది లబ్ధిదారులను గుర్తించి ఇవ్వటం జరిగింది. ఆనాడు పంచిన ఇండ్ల స్థలాలలో మిగిలి ఉన్న ప్లాట్లను కొంత మంది వ్యక్తులు యదేశ్చగా ఆక్రమించుకుంటున్నారు. ఇక్కడ ఇండ్ల స్థలం ఒక్కొక్క ప్లాట్ సుమారుగా రూ. 15 నుండి



18లక్షలు విలువ చేస్తుంది. ఇంత విలువ గల ప్లాట్లను కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకుంటున్నా.... అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుంది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు అనుకొని ఉన్న ప్రైవేట్ భూములలో వెంచర్లు వేస్తూ వెంచర్‌కు అనుకొని ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలను ఆక్రమించుకొని ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నారని, మద్దులపల్లి సీపీఐ గ్రామ శాఖ ఆరోపిస్తుంది. మద్దులపల్లి మోడల్ కాలనీలో ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టిన ఇండ్లను, వెంచర్ ప్రహరీగోడలను తొలగించాలని సీపీఐ పార్టీ అధికారులను డిమాండ్ చేస్తుంది. మిగులుగా ఉన్న ప్లాట్లను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మిగిలి ఉన్న స్థలాలను నిరుపేదలకు ఇవ్వాలని కోరుతుంది. ఎన్‌ఎస్‌పీ స్థలాలను కొంత మంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని కూడా గుర్తించి వెంటనే తొలగించాలన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై అధికారులు గుర్తించి చర్యలు తీసుకోకపోతే సీపీఐ గ్రామ శాఖ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## ఘనంగా నెహ్రూ వర్ధంతి

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్, మే27, ప్రభాతవార్త

మహబూబాబాద్‌లోని ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని మహాత్మగాంధీకి ప్రియ శిష్యులుగా మారి అనేకసార్లు జైలుజీవితాన్ని గడిపారన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న హయంలో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. పారిశ్రామిక రంగంలో విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. విద్యతోనే విజ్ఞానం వస్తుందని నమ్మి చదువుకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. స్టీల్‌ప్లాంట్, ఓఎన్‌జీసి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మొదలైనటువంటి జాతీయ సంస్థలకు పునాదులు వేశారన్నారు.



బీజేపి ప్రభుత్వం ఈ 9సంవత్సరాలలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్‌శక్తులకు అప్పగించడం ఎంతని ప్రశ్నించారు. అతని ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు భూక్య శ్రీను, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, సీనియర్ నాయకులు ఎండి అరుణ్, నరేష్, కొత్త యుగంధర్, కరుణాకర్, గుగులోతు శ్రీను, చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నెహ్రూసేవలు మరువలేనివి

కురవి, మే27, ప్రభాతవార్త

జవహర్‌లాల్‌నెహ్రూ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కురవి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ అన్నారు. శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, మిరియాల లక్ష్మయ్య, తరాల వీరభద్రం, బిసిసెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, కొర్ని అనిల్, నల్లెల గ్రామపార్టీ అధ్యక్షుడు బండి మల్లయ్య, కత్తి వెంకన్న, పరిపూర్ణాచారి, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల బతుకుల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త

రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంచార జాతుల బతుకుల్లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెలుగులు నింపిందని తెలంగాణ రాష్ట్ర సంచారజాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతికుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సంచారజాతుల కులాలను గత ప్రభుత్వాలు ఎవరు పట్టించుకోలేదని కనీసం కులం సర్టిఫికెట్ తీసుకోవాలన్నా అనేక ఇబ్బందులు ఉండే వన్నారు. కేసీఆర్ 16కులాలను గుర్తించి వారిని కూడా సంచారజాతుల కొరకు ప్రత్యేకంగా ఎంబిసి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పోరేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు 50వేల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. సంజారజాతుల కుటుంబాల పిల్లలకు మహాత్మ జ్యోతిరావుపూల గురుకుల పాఠశాలలో ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా సీట్లు కల్పించడం జరిగిందన్నారు. ఎంబిసి కార్పోరేషన్‌కు 44కులాల నుండే కార్పోరేషన్



చైర్మన్, డైరెక్టర్లను ఆ యొక్క కులాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కేంద్రప్రభుత్వం సంచార జాతులపై అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా సైనిక్‌స్కూల్, కేంద్రియ విద్యాలయాల్లో సంచారజాతుల పిల్లలకు ఎటువంటి ఎంట్రన్స్ పరీక్ష లేకుండా అవకాశాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం: రెడ్యానాయక్

మరిపెడ, మే27, ప్రభాతవార్త

మృతురాలు భాగ్యమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆమె పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం వద్దూరి భాగ్యమ్మ ఇటీవల మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అనారోగ్యానికి గురై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నవయసులో భాగ్యలక్ష్మి మృతిచెందడం బాధాకరం అని ప్రభుత్వం తరుపున అన్నివిధాలు ఆదుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇల్లు వచ్చేలా కృషిచేస్తామన్నారు. ఆమె భర్తకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం గురించి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని భరోసా కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పల



నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఏడెల్లి పరుశురాములు, బయ్య బిక్షం, నాయకులు పానుగోతు వెంకన్న, మాచర్ల భద్రయ్య, గణేష్, మట్టె కాటయ్య, సైదులు, వీరబాబు తదితరులు ఉన్నారు.

## విఓఏలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుంది

గార్ల, మే27 ప్రభాతవార్త:

విఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ అండగా నిలుస్తుందని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 41రోజులకు చేరుకుంది. సమ్మె శిభిరాన్ని సందర్శించి మాట్లాడుతు తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్న విఓఏలకు వేతనం 26వేలకు పెంచి ఉద్యోగభద్రత కల్పించాలని, 10లక్షల సాధ్యారణ భీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పొదుపు సంఘాల్లో ఉన్న ప్రతి సభ్యురాలికి అభయహస్తం డబ్బులు వాపస్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పావలావడ్డీ నగదు ప్రతిసంఘానికి ఇవ్వాలని, ఆమ్‌ద్మీభీమా యోజన, ఇతర ఇన్సూరెన్స్ పథకాలను వర్తింపచేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, మాళోత్ వెంకట్‌లాల్, సుందర్, గుడిపుట్టు నవీన్, ఉన్నారు.




## ఉపాధి కూలీలకు రోజుకు రూ.272లు ఇవ్వాలి



నేలకొండపల్లి, మే 27 (ప్రభాతవార్త): ఉపాధి కూలీలకు రోజుకు రూ.272లు ఇవ్వాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం చెరువుమాధారం, మూటాపురం గ్రామాలలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోహిణీ కార్తె ఎండలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన చెప్పారు. కూలీలు పని చేస్తున్న ప్రదేశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. రెండు పూటలా ఫోటోలు తీసే జీవో నెంబర్ 333ను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్‌లను పునరుద్దరించాలని, ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## బిజెపి నిరుద్యోగ మార్చ్‌కు తరలివెళ్ళిన నేతలు



నేలకొండపల్లి, మే 27 (ప్రభాతవార్త): ఖమ్మం నగరంలో తలపెట్టిన బిజెపి నిరుద్యోగ మార్చ్‌కు శనివారం నేలకొండపల్లి నుంచి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 60 ఆటోలలో 500 మంది బిజెపి శ్రేణులు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజెపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, సూరేపల్లి జానరత్నం, మన్నె రాధాకృష్ణ, బాజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ పోస్టర్ ఆవిష్కరణ



ముదిగొండ, మే 27, (ప్రభాతవార్త) : మండల పరిధిలోని వనంవారి కృష్ణాపురం గ్రామంలో నిర్మించినటువంటి దేవాలయంలో జూన్ 8న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి సంబంధించినటువంటి పోస్టర్లను శనివారం ముదిగొండ సొసైటీ చైర్మన్ తుఫాకుల యలగొండ స్వామి, ఎంపీటీసీ తమ్మలపాటి సరస్వతి, మల్లెల అజయ్, ఆవిష్కరించారు.

## నేడు బిజెపి మండల సమావేశం

చింతపల్లి,27మే,(ప్రభాతవార్త): భారతీయ జనతాపార్టీ మండల సమావేశం ఆదివారం నరసర్లపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పాలకుల కళ్లు తెరిపించేందుకు ప్రజాగర్జన సభ

**లక్ష్మీదేవిపల్లి, మే 27 – ప్రభాతవార్త:**

అనాదిగా గిరిజన, గిరిజనేతర పేదల సాగులో ఉన్న పోడు, అంబసత్రం, ప్రభుత్వ భూములపై హక్కు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని, హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. జూన్ 4న కొత్తగూడెం పట్టణంలో జరగనున్న ప్రజాగర్జన రాష్ట్ర స్థాయి బహిరంగ సభ ప్రచారంలో భాగంగా శనివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల, గట్టుమళ్ల, బంగారుచెలక, మైలారం, బొజ్జలగూడెం తదితర ఏజెన్సీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదల కష్టాలు గుర్తించిన కమ్యూనిస్టు పార్టీలు అప్పటి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని



సాధించిపెట్టాయని, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ పథకాలను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఈ ప్రజాగర్జన బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మీపతి, నునావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, రాజబాబు, కొమరం లలిత, కారం జనార్ధన్, జలీల్ పాషా, ప్రభు, పారుపర్తి రాజు, పడిగె చక్రపాణి, దేరంగుల సత్యం, దీటి గోపాల్, జోగు రామయ్య, వర్సా రామస్వామి, తేజావత్ లాలు, సపావత్ రవి, బానోత్ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## ఐటీడీఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.సవిత

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిగా(డీప్యూటీ డైరెక్టర్) బాధ్యతలు చేపట్టిన ఎం.సవిత శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రును తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఆమెను అభినందిస్తూ అంగన్వాడీ సెంటర్లు సెలవులు ముగియగానే మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్లలో చదువుతున్న చిన్నారులకు సమయాన ుకూలంగా న్యూట్రిషన్ అందించాలని, గర్భిణీలకు బాలామృతం ఖచ్చితంగా అమలు అయ్యేటట్లు చూడాలని, రక్తహీనత కలిగిన చిన్నారులను గుర్తించి తప్పనిసరిగా వారికి పౌష్టికాహారం అందించాలని, సిబ్బంది సమయానుకూలంగా విధులు నిర్వహించేలా చూడాలని, అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణ ప్రతి రోజు చేస్తూ ఉండాలని, పీఓ ఆమెకు సూచించారు.







# క్రీడలలో గెలుపోటములు సహజం



**-మళ్ళీ ప్రయత్నించాలి కానీ నిరాశ చెందవద్దు ..**
**-ఏపీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:**

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓడినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా గెలవడానికి ప్రయత్నించాలని, అలాగే చదువు విషయంలో కూడా ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా అత్యధిక మార్కులతో పాస్ అవడానికి ప్రయత్నించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చార్జి ఆర్సీ ఓ(గురుకులం), డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ విద్యార్థినిలకు సూచించారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి వన్ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థినిలకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్ నేషన్ సమ్మర్ క్యాంప్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, చదువుపట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అందుకు విద్యార్థినిలు పదవ తరగతిలో ఫెయిల్ అయినందుకు నిరుత్సాహ పడుకుండా ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవ్వడానికి బాగా శ్రమించాలని, అందుకు కావలసిన మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. పరీక్షలు అంటే విద్యార్థినిలు ఎటువంటి భయాలను దరిదాపున రానివ్వకూడదని, సబ్జెక్టు టీచర్లు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధగా విని క్లాస్ అయిపోగానే మరల ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో దానిని మరల మననం చేసుకొని పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని, సమ్మర్ క్యాంపులో శిక్షన తీసుకుంటున్న విద్యార్థినిలకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, గ్రాఫ్ షీట్స్ అందిచాలని, వీరికి ప్రత్యేకమైన మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని అన్నారు. విద్యార్థినిలు మాత్రం బాగా చదువుకొని ఈ విద్యా సంవత్సరం వృధా చేయకుండా పదో తరగతి పాస్ అయి ఇంటర్మీడియట్‌లోకి ప్రవేశాలు పొందాలని ఆయన అన్నారు. పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు 3 ఏటీడీఓల పరిధిలో ఆరు సెంటరలలో ఈ సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, బాలురు, బాలికలు కలిపి 530 మందికి శిక్షణ ఇస్తున్నామని, ఈనెల 17 నుండి వచ్చేనెల 22వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులు నడుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నర్సింగరావు, హెచ్ఎం నాగమణి, సబ్జెక్ట్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో చిన్నారి ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, మే 27 – ప్రభాతవార్త:**

ఇంటర్నేషనల్ తెలంగాణ కల్చరల్ అవార్డ్స్ 2023 కార్యక్రమం ఈ నెల 14వ తేదీన దుబాయ్‌లో జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ నృత్య కళాకారిణి డాక్టర్ సీతాప్రసాద్‌కు చెందిన శ్రీ దుర్గాసాయి నృత్య నికేతన్‌కు చెందిన 17 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనపర్చారు. అందులో 7 నుంచి 10 సంవత్సరాల విభాగంలో చిన్నారి సమంత రామ్ మొదటి బహుమతిని గెలుచుకుంది. రాష్ట్ర



సాంస్కృతిక, పర్యాటక, క్రీడలు, ఆబ్కారి శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా చిన్నారి అవార్డును అందుకుంది.

